




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 | సంచిక : 296 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | మంగళవారం 1 జూలై 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# పేలిన రియాక్టర్... 12 మంది మృతి?

## పాశమైలారం సిగాచి కెమికల్స్‌లో భారీ అగ్నిప్రమాదం



**పటాన్ చెరు పెన్ పవర్:** పాశమైలారంలోని సిగాచీ కెమికల్ పరిశ్రమలో రియాక్టర్ పేలి 8 మంది దుర్మరణం పాలయ్యారు. 26 మంది తీవ్రగాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయం 9.00%-% 9.30 గంటల మధ్య ఈ ఘటన చోటు చేసుకుంది. స్పాట్ లో ఆరుగురు మృతి చెందారు. ఇద్దరు చికిత్స పొందుతూ కన్ను మూశారు. పేలుళ్ల ధాటికి అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్ప కూలింది. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. 8 ఫైర్ ఇంజిన్లు వచ్చి మంటలు ఆర్పేస్తున్నాయి. రసాయనాలు కాలిపోతుండటంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగలు అలుముకున్నాయి. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐజీ సత్యనారాయణ ఘటనా స్థలానికి చేరుకొని రెస్క్యూను పర్యవేక్షిస్తున్నారు. గాయపడ్డ 26 మందిలో కొందరు సీరియస్ గా ఉన్నారని చెప్పారు. మొత్తం షిఫ్ట్ లో 150 మంది కార్మికులు ఉన్నట్టు చెబుతున్నారని వివరించారు. . రెండో బ్లాక్ ను ఓపెన్ చేస్తున్నామని, అందులో ఎవరైనా ఉన్నారా..? అనేది చూడాలని ఐజీ తెలిపారు. సంఘటన స్థలానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేరుకున్నారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు.

సిగాచీ కెమికల్ ఫ్యాక్టరీ రియాక్టర్ పేలిన ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఐజీ సత్యనారాయణ కథనం ప్రకారం ఇప్పటి వరకు ఆరుగురు చనిపోయారు. మరో 26 మందిగాయపడ్డారు. వారిలో చాలా మంది పరిస్థితి ఆందోళన కరంగా ఉందని తెలుస్తోంది. మొత్తం షిఫ్ట్ లో 150 కార్మికులు పనిచేస్తున్నారని చెబుతున్నారు.
వారిలో 32 మందికి సంబంధించిన వివరాలు మాత్రమే బయటికి వచ్చాయి. మిగతా 118 మంది తప్పించుకున్నారా..? లేక రెండో బ్లాక్ లో ఉన్నారా.? అనేది తెలియాల్సి ఉంది. అడ్మిన్ బ్లా క్ పూర్తిగా కుప్పకూలడం, రసాయన పదార్థాలు దగ్ధమవుతుండటంతో ఘాటైన వాసనలు, దట్టమైన పొగలతో ఆ ప్రాంతంలో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. స్థానికులు కూడా ఇబ్బంది పడుతున్నారు.

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

- ఫ్యాక్టరీలో చెల్లాచెదురుగా పడిపోయిన కార్మికులు
- పేలుడు ధాటికి కుప్పకూలిన రియాక్టర్ షెడ్
- శిథిలాల కింద మరికొంతమంది కార్మికులు!
- కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్
- సిగాచీ కెమికల్ పరిశ్రమలో ఘటన
- సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి
- ఘటనా స్థలికి మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ

## ఏపీకి కేంద్రం బిగ్ షాక్.. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు నిరాకరణ



**పెన్ పవర్ డెస్క్:** ఏపీ ప్రతిపాదిత బనకచర్ల ప్రాజెక్ట్ విషయం లో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని ఆంధ్రప్రదేశ్?కు తేల్చిచెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం తిప్పిపంపింది.బనకచర్ల ప్రాజెక్ట్?కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది.

వివరాలు 2లో..

## కర్ణాటకకు కొత్త ముఖ్యమంత్రి?

### సీఎం మార్పుపై ఖర్గే కీలక వ్యాఖ్యలు

- వదంతులను ఖండించకుండా.. నిర్ణయం అధిష్టానానిదేనన్న ఖర్గే
- త్వరలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అవకాశమని ఎమ్మెల్యేల ప్రకటనలు
- త్వరలో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులంటూ సంకేతాలు
- సుర్జేవాలా బెంగళూరు పర్యటనతో ఊపందుకున్న ఊహాగానాలు

వివరాలు 2లో..



## బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

- బీజేపీ సభ్యత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా
- రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల వేళ సంచలన నిర్ణయం
- తన అనుచరులను బెదిరించారని తీవ్ర ఆరోపణ



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ బీజేపీ పార్టీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న సమయంలోనే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆయన, ఇకపై బీజేపీలో కొనసాగలేనని స్పష్టం చేశారు. వివరాల్లోకి వెళితే, రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి ఎన్నికల్లో పోటీ చేసేందుకు రాజా సింగ్ ఈ మధ్యాహ్నం తన మద్దతుదారులతో

వివరాలు 2లో..

## నక్సలైట్లను చంపగలరేమో, నక్సలిజాన్ని అంతం చేయలేరు

- అమిత్ షా వ్యాఖ్యలకు సీపీఐ నారాయణ కౌంటర్
- నక్సలైట్లతో చర్చలుండవన్న అమిత్ షా వ్యాఖ్యలు
- అమిత్ షా వ్యాఖ్యలపై సీపీఐ నారాయణ తీవ్ర స్పందన



**హైదరాబాద్ పెన్ పవర్:**నక్సలిజం నిర్మూలనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారి తీశాయి. నిజామాబాద్ పర్యటనలో షా చేసిన ప్రకటనపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఘాటుగా స్పందిం చారు. నక్సలైట్లను చంపగలరేమో కానీ, నక్సలిజాన్ని మాత్రం అంతం చేయలేరని ఆయన అన్నారు.

వివరాలు 2లో..

## మీకు కళ్లు కనిపించడం లేదా?

### రేవంత్ ప్రభుత్వంపై ఈటల ఫైర్

- జవహర్‌నగర్‌లో ఇళ్ల కూల్చివేతలపై ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల జీవితాలతో ఆడుకుంటోందని తీవ్ర విమర్శలు
- బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ నేతల కబ్జాలను కాపాడుతున్నారని ఆరోపణ

వివరాలు 2లో..



## ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలను టార్గెట్ చేస్తున్నారు

- రాష్ట్రంలో ప్రణాళిక లేని పాలన సాగుతోందన్న సబిత
- కాంగ్రెస్ పార్టీ వాళ్లకే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని ఆరోపణ
- అధికారులను ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేస్తోందని వ్యాఖ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక లేకుండా పాలన సాగిస్తోం దని, పార్టీ కండువా ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తూ పక్షపాతం చూపుతోందని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో తలాతోక లేని పాలన కొనసాగుతోం దని ఆమె ఎద్దేవా చేశారు.

వివరాలు 2లో..

## తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిపై వీడిన ఉత్కంఠ.. కొత్త సారథిగా రామచందర్‌రావు
- తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడిగా రామచందర్‌రావు ఖరారు
- అధ్యక్ష పదవి ఎంపికపై కొద్దిరోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెర
- ఈటల, అర్వింద్, లక్ష్మణ్ వంటి సీనియర్లను వెనక్కి నెట్టి పదవి కైవసం
- ఆరెస్సెస్, పార్టీలోని సీనియర్ల మద్దతు రామచందర్‌రావుకేనని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షునిగా రామచంద్రరావు ఎన్నికయ్యారు. అధ్యక్ష ఎన్నిక నామినేషన్ గడువు ముగిసే సమయానికి.. ఒకే ఒక్క నామి నేషన్ దాఖలు అయ్యింది. అది కూడా రామచంద్రరా వుదే.



వివరాలు 2లో..

## మహాకూటమితో పొత్తుకు సిద్ధం

- బీహార్ ఎన్నికల్లో పొత్తులపై అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు
- బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమని వ్యాఖ్య
- బీహార్ ఓటర్ల జాబితాపై తీవ్ర అభ్యంతరం



**హైదరాబాద్ పెన్ పవర్:**బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివర్లో జరగ నున్న ఎన్నికల్లో బీజేపీ నేతృత్వం లోని ఎన్డీఏ కూటమిని ఓడించ డమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలతో కూడిన మహాకూటమితో పొత్తు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు.

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## మారిన చంద్రబాబు వ్యూహం..

# అందుకే 2029

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టార్గెట్ సవరించుకున్నారా? అన్న చర్చ జరుగుతోంది. విజన్ 2047 పేరుతో 25 ఏళ్ల సుదీర్ఘ లక్ష్యాన్ని నిర్దేశించుకున్న చంద్రబాబు.. ఇప్పుడు 2029 టార్గెట్ తోనే పనిచేస్తున్నారని అంటున్నారు. ఆదివారం నిర్వహించిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీల సమావేశంలో చంద్రబాబు 2029 లక్ష్యంతోనే పనిచేస్తున్నట్లు వెల్లడించారు. సాధారణంగా 25, 30 ఏళ్లు తానే సీఎం అన్నట్లు మాట్లాడే చంద్రబాబు ఇప్పుడు ఈ ఐదేళ్ల తోపాటు మరో ఐదేళ్లు చాలు అన్నట్లుగా ప్రకటన చేయడం ఆసక్తికరంగా మారింది.టార్గెట్ 2029 అన్నట్లే తన నిర్ణయాలు ఉంటాయని ఆదివారం నాటి సమావేశంలో చంద్రబాబు ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాత్రం తమ ప్రభుత్వం మరో 25 ఏళ్లు ఉండాలని కోరుకుంటున్నారు. తమ పొత్తును ఎవరూ విచ్ఛిన్నం చేయలేరని చెబుతున్నారు. కానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం మరో ఐదేళ్లు అధికారంలో ఉంటే చాలు అన్నట్లు మాట్లాడటమే అందరినీ ఆలోచనలకు గురిచేస్తోంది. ఎప్పుడూ సుదీర్ఘ లక్ష్యాలు నిర్దేశించుకుని మాట్లాడే చంద్రబాబేనా? ఇలా మాట్లాడుతుంది అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు.

అయితే చంద్రబాబు తన టార్గెట్ సవరించుకోడానికి చాలా కారణాలు ఉన్నాయని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజన్ 2020 పేరుతో పనిచేసిన చంద్రబాబు ఇప్పుడు స్వర్ణాంధ్ర 2047 నిర్దేశించుకున్నారు. అయితే ఆయన వయసు దృష్ట్యా 25 ఏళ్లు లక్ష్యంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. 75 ఏళ్ల వయసులో చంద్రబాబు 25 ఏళ్లు ప్రణాళిక పెట్టుకోవడంపై మాజీ సీఎం జగన్ పలుమార్లు బహిరంగంగా విమర్శలు గుప్పించారు. అయితే తనను వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా కొనసాగించకపోవడం వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతోందని సీఎం చంద్రబాబు అభిప్రాయపడుతున్నారు. మంత్రి నారా లోకేశ్ సైతం పలుమార్లు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే స్థిరమైన అభివృద్ధి సాధించకవచ్చని పిలుపునిస్తున్నారు.

మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి వైసీపీ నేతల అరెస్టు పర్వం కొనసాగుతోంది. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అదుపు చేసేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. మరోవైపు తాము 2029లో అధికారంలోకి వస్తే 'రప్పా.. రప్పా..' అంటూ వైసీపీ కార్యకర్తలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా తన వ్యూహాన్ని మార్చుకున్నారని అంటున్నారు. సుదీర్ఘ ప్రణాళికతో 20, 30 ఏళ్లు అధికారం అంటే ఉపయోగం లేదని భావిస్తున్న చంద్రబాబు ముందుగా ఐదేళ్లు.. తర్వాత మరో ఐదేళ్లు అన్న నినాదాన్ని తలకెత్తుకున్నట్లు చెబుతున్నారు.

ప్రస్తుతం ఐదేళ్ల పాలనలో ఏడాది పూర్తయిందని, ఇంకా నాలుగేళ్లలో ఇచ్చిన హామీలు నెరవేర్చి ఎన్నికలకు వెళ్లాలని చంద్రబాబు భావిస్తున్నారని చెబుతున్నారు. దీంతో 2029 ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలన్న టార్గెట్ పెట్టుకుని పనిచేస్తున్నారని చెబుతున్నారు. తాను ఒక్కడే కాకుండా, ఎమ్మెల్యేలు, ఎంపీలు అంతా కలిసికట్టుగా పనిచేస్తేనే అధికారం వస్తుందని అంటున్న చంద్రబాబు.. తన దారిలో అడ్డుగా నిలిచే ఎమ్మెల్యేలను వదులుకుంటానని ఘాటు వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశమవుతోంది. వచ్చే ఎన్నికల్లో గెలిస్తేనే కుమారుడు లోకేశ్ కి అధికార బదిలీ చేయడం సాధ్యమవుతుందన్న ఆలోచన కూడా ఇందులో ప్రధానమంటున్నారు. దీంతో చంద్రబాబు విజన్ 2047కి ముందు టార్గెట్-2029 నిర్దేశించుకున్నట్లు వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు

- మొదటి పేజీ తరువాయి

దీంతో అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఈ విషయాన్ని కేంద్ర అధిష్టానం అధికారింగా ప్రకటించాల్సి ఉంది. ఎంపిక మాత్రం లాంఛనమే. ముందుగా అనుకున్నట్లే.. రామచంద్రరావు ఎంపికను డిసైడ్ చేయించి.. ఆ తర్వాత ఒకే ఒక్క నామినేషన్ దాఖలు అయ్యే విధంగా చూసింది పార్టీ. మధ్యలో మరో ఎమ్మెల్యే రాజాసింగ్ పోటీకి ప్రయత్నించినా.. ఆ తర్వాత ఆయన విరమించుకుని.. ఏకంగా పార్టీకే రాజీనామా చేశారు.

తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎన్నికకు పార్టీ హైకమాండ్ సోమవారం (జూన్ 30) నామినేషన్లు స్వీకరించింది. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఎన్నిక ఇంచార్జులు నామినేషన్లు స్వీకరించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ దాఖలకు గడువు ముగిసింది. సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచందర్ రావు ఒక్కరే అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలకు గడువు ముగిసే సమయానికి రామచందర్ రావు ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఎన్నిక లాంఛనమైంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు ఎన్నిక ఏకగ్రీవమైంది. అధికారక ప్రకటన ఒక్కటే ఉంది. ఎన్నిక షెడ్యూల్ ప్రకారం.. 2025, జూలై 1న రాష్ట్ర నూతన అధ్యక్షుడి పేరును పార్టీ అధిష్టానం ప్రకటించనుంది. బీజేపీ ఫైర్ బ్రాండ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేసేందుకు పార్టీ ఆఫీస్?కు వచ్చారు.

నాటకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన నామినేషన్ దాఖలు చేయలేదు. పార్టీ హైకమాండ్ ముందుగానే రామచందర్?ను తదుపరి పార్టీ చీఫ్?గా ఎన్నిక చేయాలని డిసైడ్ కావడంతో ఆయన ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఇతర నేతలు ఎవరు

నామినేషన్ వేయకుండా ఎన్నిక ఏకగ్రీవం అయ్యేందుకు సహకరించారు. బీజేపీ అధ్యక్ష ఎన్నిక రేసులో మొదటి నుంచి ముందు వరుసలో ఉన్న ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ చివర్లో రేసు వైదొలిగారు. కేంద్ర నాయకత్వంతో రామచందర్ రావు వైపు మొగ్గు చూపడంతో వీరు అధ్యక్ష ఎన్నికకు నామినేషన్ దాఖలు చేయలేదు. దీంతో అధ్యక్ష పదవిపై పెట్టుకున్న వీరి ఆశలు అడియాశలు అయ్యాయి. మరోవైపు.. రామచందర్ ఎన్నిక పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన రాజాసింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏకంగా బీజేపీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ప్రస్తుత తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డికి రాజీనామా లేఖను అందజేశారు. మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ తీవ్ర అసహనంతో పార్టీకి గుడ్ బై చెప్పారు.

# మీకు కళ్లు కనిపించడం లేదా?

నగరంలో 'హైడ్రా' పేరుతో ప్రభుత్వం చేపడుతున్న ఇళ్ల కూల్చివేతలు తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ కూల్చివేతలపై మల్కాజ్గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జవహర్‌నగర్‌లో పర్యటించిన ఆయన, పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

జవహర్‌నగర్‌లో బాధితులతో మాట్లాడిన అనంతరం ఈటల మీడియాతో మాట్లాడుతూ.. 30, 60 గజాల స్థలంలో ఇల్లు కట్టుకునేవాడు ధనవంతుడా లేక నిరుపేదో ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. "చిన్న స్థలాల్లో గూడు కట్టుకుంటున్న వారిపై మీ ప్రతాపం చూపించడం సిగ్గుచేటు. మురు?ల్లారా.. మీకు కళ్లు కనబడటం లేదా?" అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. పేదల బతుకుల్లో మట్టి కొట్టడం ద్వారా ప్రభుత్వానికి ఏం లభిస్తుందని ఆయన నిలదీశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలపై ఈటల సంచలన ఆరోపణలు చేశారు. బంజారాహిల్స్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో ఎకరాకు రూ. 50 కోట్ల నుంచి రూ. 100 కోట్లు విలువ చేసే భూములను కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. ఆ అక్రమ కట్టడాలను, కబ్జాలను క్రమబద్ధీకరించేందుకే జీవో నెం.58, 59 తీసుకొచ్చారని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు బడా నేతల కబ్జాలను కాపాడుతూ, మరోవైపు పూరి గుడిసెలను కూల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

లంచాలు ఇవ్వని కారణంగానే అధికారులు గద్దల్లా వాలిపోయి పేదల ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని, వారి ఉసురు కచ్చితంగా తగులుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి పిచ్చి వేషాలు మానుకోవాలని, నిరుపేదల విషయంలో తన వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బీజేపీకి రాజాసింగ్ రాజీనామా

- మొదటి పేజీ తరువాయి

కలిసి నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ క్రమంలో తన అనుచరులను కొందరు నేతలు బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ పరిణామంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆయన, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను కేంద్ర మంత్రి, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి పంపినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా రాజాసింగ్ పార్టీ అధిష్టానంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కేంద్రంలోని పెద్దలకు ఇష్టం లేదు. అందుకే ఇలాంటి పరిస్థితులు సృష్టిస్తున్నారు. అధ్యక్షుడిని ముందే నిర్ణయించుకుని, ఎన్నికల పేరుతో నాటకాలు ఆడుతున్నారు" అని ఆయన ఆరోపించారు. 2019 నుంచి పార్టీ కోసం

ఎన్నో కష్టాలు పడ్డానని, పార్టీ కోసమే తాను ఉగ్రవాదులకు టార్గెట్ గా మారానని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, గత కొంతకాలంగా రాజాసింగ్ సొంత పార్టీ నేతల వైఖరిపై అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. పలు సందర్భాల్లో ఆయన నాయకత్వంపై పరోక్షంగా విమర్శలు చేశారు. తాజా పరిణామంతో తెలంగాణ బీజేపీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడినట్లయింది.

## ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలను

# టార్గెట్ చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ 31వ డివిజన్‌లోని గ్రీన్‌రిచ్ కాలనీలో సబితా ఇంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయని సబితా రెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంటోందని అన్నారు. అక్కడి అధికారులను భయభ్రాంతులకు గురిచేస్తూ అభివృద్ధి పనులు ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు అనవసర విషయాలపై కాకుండా అభివృద్ధిపై దృష్టి సారించాలని, అధికారులను వేధించడం సరైన పద్ధతి

కాదని ఆమె హితవు పలికారు. ప్రజలకు ఏ సమస్య ఎదురైనా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వంతో పోరాటం చేసైనా సరే నియోజకవర్గానికి అవసరమైన నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు పూర్తి చేయిస్తానని ఆమె స్థానికులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి శోభా ఆనంద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లిక్కి మమతా కృష్ణారెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్‌రెడ్డితో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కర్ణాటకకు కొత్త ముఖ్యమంత్రి?

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు మరింత ఊతమిచ్చాయి. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలను ఆయన ఖండించకపోవడం గమనార్హం. ఈ వ్యవహారానికి సంబంధించిన తుది నిర్ణయం పార్టీ అధిష్టానం చేతుల్లో ఉంటుందని స్పష్టం చేసి, ఉత్కంఠను మరింత పెంచారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రానున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా బెంగళూరు పర్యటన ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలో, సోమవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఖర్గే సమాధానమిస్తూ, "అక్టోబర్‌లో కర్ణాటక ముఖ్యమంత్రిని మారుస్తారని అంటున్నారు కదా?" అని అడగగా, "అది అధిష్టానం పరిధిలోని అంశం. అధిష్టానంలో ఏం జరుగుతుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. ఈ విషయాన్ని అధిష్టానానికే వదిలేశాం, తదుపరి చర్యలు తీసుకునే అధికారం వారికే ఉంది. ఎవరూ అనవసరంగా సమస్యలు సృష్టించకూడదు" అని ఖర్గే వ్యాఖ్యానించారు. మరోవైపు, డీకే శివకుమార్ వర్గానికి చెందిన నేతలు నాయకత్వ మార్పుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఏ. ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, "వచ్చే రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రావొచ్చు" అని అన్నారు. పార్టీ గెలుపు కోసం శివకుమార్ పడిన శ్రమ, ఆయన వ్యూహాలు అందరికీ తెలుసని, సరైన సమయంలో అధిష్టానం ఆయనకు అవకాశం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్రంలో రాజకీయపరమైన కీలక మార్పులు ఉంటాయని కొందరు నేతలు చెబుతున్నారని, దాని గురించే తాను మాట్లాడుతున్నానని ఆయన స్పష్టం చేశారు. ఇదే తరహాలో రాష్ట్ర సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న కూడా ఇటీవల మాట్లాడుతూ, సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక

మార్పులు ఉంటాయని సంకేతాలిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారని, తదుపరి నిర్ణయం కూడా వారే తీసుకుంటారని ఎమ్మెల్యే హుస్సేన్ గుర్తుచేశారు. 2023 మే నెలలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఘన విజయం సాధించినప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఆ సమయంలో, అధిష్టానం ఇరువురి మధ్య రాజీ కుదిర్చి, సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా, శివకుమార్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించింది. రెండున్నరేళ్ల తర్వాత శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చేలా వీరి మధ్య 'రొటేషనల్ సీఎం' ఒప్పందం జరిగిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, పార్టీ దీనిని అధికారికంగా ఎప్పుడూ ధృవీకరించలేదు. తాజా పరిణామాలతో ఈ ఒప్పందం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఖర్గే వ్యాఖ్యలతో ఇప్పుడు అందరి దృష్టి కాంగ్రెస్ అధిష్టానం తీసుకోబోయే నిర్ణయంపై కేంద్రీకృతమై ఉంది.

## నక్సలైట్లను చంపగలరేమో, నక్సలిజాన్ని అంతం చేయలేరు

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఈరోజు ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని అమిత్ షా చెప్పడం హాస్యాస్పదంగా ఉందని నారాయణ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విధానాలు మారనంత వరకు ఇలాంటి సమస్యలు పరిష్కారం కావని ఆయన అభిప్రాయపడ్డారు. నక్సలైట్లతో చర్చలు జరపబోమని చెప్పడం కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, నక్సలిజంపై కీలక వ్యాఖ్యలు చేశారు. నక్సలైట్లు తక్షణమే హింసను వీడి, ఆయుధాలు పక్కనపెట్టి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. వారు ఆయుధాలు వీడేంత వరకు వారితో ఎలాంటి చర్చలు ఉండవని తేల్చిచెప్పారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 10 వేల మంది నక్సలైట్లు లొంగిపోయారని ఆయన గుర్తుచేశారు. "గిరిజన బిడ్డలను, పోలీసులను నక్సలైట్లు చంపినప్పుడు వారి తరఫున ఎవరూ మాట్లాడలేదు. కానీ ఇప్పుడు మాత్రం చర్చల కోసం చాలా మంది ముందుకొస్తున్నారు" అని కొందరి వైఖరిని దుయ్యబట్టారు. అమిత్ షా చేసిన ఈ వ్యాఖ్యల నేపథ్యంలోనే సీపీఐ నారాయణ పైవిధంగా స్పందించారు.

## ఏపీకి కేంద్రం బిగ్ షాక్.. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు నిరాకరణ

- మొదటి పేజీ తరువాయి

సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్?కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్?పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్?కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యునల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

## మహాకూటమితో పొత్తుకు సిద్ధం

- మొదటి పేజీ తరువాయి

బీహార్ రాష్ట్ర ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమామ్ నేతృత్వంలో ఎన్నికల ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఒవైసీ తెలిపారు. బీజేపీ, ఎన్డీఏలను కట్టడి చేసేందుకు మహాకూటమితో కలిసి పనిచేయాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యంగా తమ పార్టీకి క్రియాశీల కార్యకర్తల బలం అధికంగా ఉన్న సీమాంచల్ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు వివరించారు. గతంలో కూడా ఎన్డీఏను నిలువరించడానికి తీవ్రంగా ప్రయత్నించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

అయితే, పొత్తుల విషయంలో మహాకూటమి పార్టీలు ముందుకు రాని పక్షంలో తమ ప్రణాళిక భిన్నంగా ఉంటుందని ఒవైసీ తేల్చిచెప్పారు. పొత్తులు కుదరకపోతే, బీహార్‌లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో మజ్లిస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

ఇదే సమయంలో, బీహార్‌లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పేరుతో చేపడుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిబంధనల వల్ల వేలాది మంది నిరుపేదలు ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ముఖ్యంగా సీమాంచల్ వంటి ప్రాంతాల్లో వరదల కారణంగా సర్వం కోల్పోయి అనేక కుటుంబాలు వలస వెళ్తుంటాయని అన్నారు. అలాంటి నిరుపేదలను ఓటరుగా నమోదు కావడానికి బర్త్ సర్టిఫికెట్, నివాస ధ్రువపత్రంతో పాటు తల్లిదండ్రుల నివాస పత్రాలు కూడా చూపాలని అడగడం సరికాదని ఆయన అన్నారు. ఈ కఠిన నిబంధనల వల్ల పేదలు తమ ఓటు హక్కుకు దూరమవుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# యువతకు మద్దతుగా గళం విప్పితే తప్పుడు కేసులు పెట్టి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు కె.కె రాజు



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, జూన్ 30** :యువత పోరు జూన్ 23 వ తేదీన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలుపై పోలీసు వారు తప్పు డు కేసులు పెట్టి ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. మహారాణిపేట పోలీసు వారు పోలీసు స్టేషన్ కి రావాలని నోటీసు ఇచ్చారు.దానిలో భాగంగా నోటీసులు అందుకున్నవారు విశాఖప ట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు మరియు మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, చింతలపూడి వెంకట రామయ్య , యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉరుకూటి చందు, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్, యువజన విభాగం జోనల్ అధ్యక్షులు అంబటి శైలేష్, మాజీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు శివ రామ కృష్ణ తో కలిసి పోలీసు స్టేషన్ కి వెళ్లి అధికారులను కలిసి పత్రాలు సమర్పించి వివరణ ఇవ్వడం జరిగింది.మీడియా వారితో కె.కె రాజు మాట్లాడుతూ..2024 ఎన్నికల్లో కూటమి గా ఏర్పడినటువంటి టీడీపీ ,బిజెపి, జనసేన పార్టీలు ఎన్నికల హామీల్లో ప్రధానంగా యువత కు సంబంధించి ఎన్నికల మేనిఫెస్టోలో ని ప్రధాన అంశాలైన ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన,నిరుద్యోగ భృతికి సంబంధించి ఈ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు ,నిరుద్యోగ యువ కులను కూటమి ప్రభుత్వం మోసగించిన తీరుకు నిరసనగా మాపార్టీ అధ్యక్షులు వై.య స్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు జూన్ 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న కలెక్టర్ ఆఫీసుల్లో "యువత పోరు" పేరు తో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. పెద్ద ఎత్తున యువత పాల్గొని వారి యొక్క ఆవేదనను, ఆక్రందనను వారికి జరిగిన అన్యాయంపై ఆరోజు గళమెత్తడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువతకు మద్దతుగా మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లు ఆ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడం తో కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించిందని అన్నారు

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కటామురి సతీష్ , పార్టీ కార్యాలయం లో పర్యవేక్షకులు రవి రెడ్డి, ఉరుకూటి అప్పారావు, ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, కార్పొరేట్లు పి.వి. సురేష్, జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులు సేనాపతి అప్పా రావు , రాయపురెడ్డి అనిల్ కుమార్, పార్టీ నాయుకులు కృష్ణ , రవి , పరిదేశి , నీలి రవి , కిరణ్ రాజు , రవి తేజ , మువ్వల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో టీడీపీ బలోపేతానికి నాంది

- 16 పంచాయితీల్లో కమిటీలను ఏకగ్రీవంగా ఏర్పాటు చేస్తున్న టీడీపీ
- కార్యకర్తల్లో నూతనోత్సాహం





**గూడెంకొత్తవీది,పెన్ పవర్, జూన్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలు మరింత చురుగ్గా కొనసాగుతున్నాయి. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు,నియోజకవర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి పిలుపునకు స్పందనగా, గూడెంకొత్తవీది మండలంలో గ్రామ కమిటీల ఏర్పాటుకు వేగం పెరిగింది.మండల అబ్జార్వర్ తుడుం సుబ్బారావు, నియోజకవర్గ అబ్జార్వర్ గవిరెడ్డి వెంకటరమణ,మండల టీడీపి అధ్యక్షులు ముక్కలి రమేష్ సమక్షంలో ఇప్పటివరకు జీకే వీది,రింతాడ,సంకడా,మొండిగెడ్డ,జర్రిల,వంచుల వంటి పంచాయితీల్లో గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ విధంగా గ్రామస్థాయిలో పార్టీని మద్దతు పెంచే దిశగా గూడెంకొత్తవీది మండలం ముందుకు సాగుతోంది.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు పసుపులేటి నాగమణి, సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, క్లస్టర్ ఇంచార్జీలు గంటా నళినికృష్ణ, వాడేలు పాండురాజు, మాజీ సర్పంచ్ పసుపులేటి రామకృష్ణ, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొర్రా బాలరాం తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసి, రాబోయే ఎన్నికల్లో గెలుపు ధ్రువపరచాలనే లక్ష్యంతో గూడెంకొత్తవీది మండలం ఆదర్శంగా నిలుస్తోందని నాయకులు అభిప్రాయపడ్డారు.

## గూడెం కొత్త వీధిలో పంచాయతీ కార్యదర్శుల యూనియన్ ఏర్పాటు

- ఏకగ్రీవంగా కార్యవర్గం ఎంపిక



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో సోమవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో మండలానికి చెందిన అన్ని పంచాయితీల కార్యదర్శులు పాల్గొని పంచాయతీ కార్యదర్శుల యూనియన్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా యూనియన్‌కి అధ్యక్షుడిగా వంతల పరశురాముడు, ఉపాధ్యక్షుడిగా కిట్లంగి బాలకృష్ణ మరియు కర్రీ నాగ సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎం. జ్యోతిరాణి, సంయుక్త కార్యదర్శిగా కె. పూర్ణచంద్రరావు, కోశాధికారిగా ఉప్పాడ అరుణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యవర్గ సభ్యులుగా సిహెచ్. రాజ్యలక్ష్మి,వై. శ్రీను, ఎల్. శివ, ఎస్. స్వామి నాయుడు, ఎం. శ్రీదేవి, ఆర్.వి.ఎస్. లక్ష్మి, జి. శివాజీ, ఎ. వీర కృష్ణ, ఎం. రామకోటి, జి. మంగరాజు లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా కృషి చేస్తామని, యూనియన్ వేదికగా ప్రభుత్వంతో చర్చలు జరిపి తమ హక్కులను సాధించేందుకు పాటుపడతామని తెలిపారు.

## ఆర్వి నగర్ లో సచివాలయం సేవలు పునరుద్ధరించాలి

- ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన నాయకులు



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీకి చెందిన సచివాలయం-2ను యధావిధిగా ఆర్వి నగర్ లో కొనసాగించాలని గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వైసిపి నాయకులు అరికట్ల ఆంజనేయులు(అంజి)గ్రామ పెద్ద నాయుడు, వైసిపి నాయకులు రాజారావు, పేసా కమిటీ ఉపాధ్యక్షులు నీలకంఠం సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు కలసి వినతి పత్రం సమర్పించారు. మా గ్రామంలో సచివాలయ భవన సముదాయం పూర్తి కాకపోవటంతో తాత్కాలికంగా ఏపీఎఫ్ డి సి క్వార్టర్స్ లో ఏర్పాటు చేశారని, అనంతరం క్వార్టర్స్ రిపేరు నిమిత్తం అక్కడ ఖాళీ చేసి సచివాలయాన్ని జీకే విధి తరలించారని, అయితే ప్రస్తుతం ఏపీఎఫ్ డీసీ క్వార్టర్స్ రిపేర్ వర్కులు పూర్తయ్యాయి కనుక మరల సచివాలయాన్ని ఆర్వి నగర్ లో పునరుద్ధరించాలని వినతి పత్రంలో కోరారు.

## జర్నలిస్ట్ ఆహ్వానపు క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఉమ్మడి కూటమి నాయకులు.





**పరవాడ(పెన్ పవర్) జూన్ 30:** రియా ఫౌండేషన్ పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ ఫార్మాసిటీ క్రీడామైదానంలో ఒక్కరోజు ఆహ్వానపు జర్నలిస్టు క్రికెట్ పోటీలు సోమవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. రియా ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవం, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోదరుడు పంచకర్ల ప్రసాద్, రియా ఫౌండేషన్ చైర్మన్ డా" ఎండి రాజు, ఏపీయూడబ్ల్యూజే పరవాడ ప్రెస్ క్లబ్ సెక్రటరీ కోమటి శివాజీ తదితరుల జన్మదిన%శీ% పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలను కూటమి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. మాజీ జడ్పిటిసి సభ్యులు పైలా జగన్నాథ రవు, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కార్యదర్శి బుగుడి రామ గోవిందరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను కాసులు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, పంచకర్ల ప్రసాద్ కుమారుడు మణికంఠ, పెద్ద చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసురావు, తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ప్రారంభం అనంతరం కొద్దిసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు. విశాఖ వారియర్స్, గాజువాక ఏ, గాజువాక బి, పరవాడ క్రికెట్ టీం తో సహా నాలుగు జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండారు రాజు, టిడిపి నాయకులు వసంతరావు, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లోకేష్,రియా ఫౌండేషన్ చైర్మన్ డా "ఎండి రాజు, పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ టీములకి చెందిన జర్నలిస్టు క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ఎన్నికలు నిర్వహిస్తారా?

జగన్ మురారి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ , జూన్ 30** :గతంలో టీడీపీ అధికారంలో ఉండగా విశాఖ పట్నం నగర కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహిం చలేదని అధికారుల పాలనే నడిచిందని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2021 లో కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించారని కాంగ్రెస్ నాయకులు జగన్ మురారి అన్నారు. కార్పొరేష న్ కాల పరిమితి నాలుగు సంవత్సరాలు ముగి సాయని వచ్చే సంవత్సరం 2026 మార్చిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని టీడీపీ ప్రభు త్వం నిర్వహిస్తుందో లేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేసారు. గతంలో టీడీపీ ప్రభుత్వం విశాఖలో కార్పొరేషన్ ఎన్నికలు నిర్వహించకపో వడంతో కేంద్రం నుండి రావాల్సిన స్థానిక సంస్థ ల నిధులు రాలేదని, టీడీపీ ప్రభుత్వంపై ప్రజల్లో ఎప్పుడు వ్యతిరేకత వచ్చిన అది కప్పి పుచ్చుకో వడానికి ఎన్నికలు నిర్వహించకుండా తప్పించు కుంటుందని ఆయన ఆరోపించారు. కార్పొరేషన్ లో గత నాలుగు సంవత్సరాల వైసీపీ పాలనలో అనేక అవినీతి ఆరోపణలు వినిపించాయని, ఇంకో సంవత్సరం పాలన మిగిలి ఉండగా వైసీపీ నుండి టీడీపీ అధికారం లాకుని అధికారంలోకి వచ్చి నగర అభివృద్ధి పై ఒక ప్రణాళిక నగర మేయర్ పీలా శ్రీనివాస్ ఇప్పటి వరకు విడుదల చేయలేదని జగన్ మురారి అన్నారు. వైసీపీ, టీడీపీ విశాఖను వెనక్కి తీసుకువెళ్తునాయని, జీవీఎంసీ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడే నగరంలో అభివృద్ధి జరిగిందని, ఆతరువాత వచ్చిన వైసీపీ, టీడీపీ నగరానికి చేసింది ఏమి లేదని ఆయన ఆరోపించారు.

## జి. కోడూరు రాళ్ల క్వారీ రద్దు చేయాలని-బహుజన ఐక్యవేదిక డిమాండ్






**నర్సీపట్నం, పెన్ పవర్ (జూన్ 28)** :మాకవరపాలెం మండలంలోని జి.కోడూరులో 23 దళిత కుటుంబాలకు చెందిన సర్వే నెంబర్.332 లో గల సాగుభూముల పరిసరాల్లో అనుమతించబడిన రాళ్ల క్వారీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో దళిత రైతులు సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన నాయకులు బొట్టా నాగరాజు మాట్లాడుతూ రైతుల సాగుభూములకు అతి సమీపంలో రాళ్లను పేలుస్తుండడం వల్ల రైతులు తీవ్ర భయానికి గురవుతున్నారు. ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందో అనే అనిశ్చితితో జీవనం సాగిస్తున్నారు. ఇది ఆ కుటుంబాల భద్రతకు ప్రమాదకరమని, వ్యవసాయం చేయడానికే భూములు ఉన్నాయని, పేలుళ్లతో నాశనం చేయడానికి కాదాని మండిపడ్డారు. దళితులకు ఈ భూములే జీవనధారం అని, ఈ కొద్ది భూమునే నమ్ముకొని బ్రతుకుతున్నారని ఈ క్వారీ కారణంగా మట్టి, నీటి కాలుష్యంతో పాటు పంటలు కూడా నష్టపోతున్నారని, రైతుల ఆర్థిక, భౌతిక భద్రతలకు ఇది పెద్ద సవాలుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రైతుల పక్షాన నిలిచి, వెంటనే ఈ క్వారీని రద్దు చేయాలని, రైతుల హక్కులు కాపాడాలని డిమాండ్ చేశారు. రైతులు మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకొని రైతుల బాధలను పరిష్కరించాలని రైతులు స్పీకర్ అయ్యన్నను వేడుకొంటున్నామని తెలిపారు. ర్యాలీ అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక వద్ద తహసీల్దార్ వి. రామారావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.కోడూరు, వెంకటాపురం, సుభద్రయపురం గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్దెల చంద్రశేఖర వరప్రసాదరావు పదవి విరమణ సన్మానోత్సవం

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జర్రెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల(బాలురు)లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మద్దెల చంద్రశేఖర వరప్రసాద రావు యొక్క పదవి విరమణ వీడ్కోలు,సన్మానోత్సవం కార్యక్రమాన్ని స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమ్మరి.సింహాచలం మరియు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గత 29 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో రాణించి ఎంతోమంది విద్యార్థుల జీవితాలలో వెలుగులను నింపి, వ్యాయామ ఉపాధ్యాయుడిగా అధికారుల మన్ననలు పొంది విశేష సేవలు అందించిన చంద్రశేఖర వరప్రసాదరావును గూడెం కొత్తవీధి, చింతపల్లి మండలాల ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, బంధుమిత్రులు ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు.



# ప్రభుత్వ ఉద్యోగులు నైపుణ్యం, సామర్థ్యం పెంపొందించు కోవాలి.






జాయింట్ కలెక్టర్. మేయర్ అశోక్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 30. :** కర్మ యోగి డిజిటల్ లెర్నింగ్ ప్లాట్ ఫార్మ్ ద్వారా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి నైపుణ్యం, సామర్థ్యం పెంచుకోవాలని జిల్లా జాయింట్ కలక్టర్ మయూ ర్ అశోక్ అన్నారు. సోమవారం విజయవాడ ఎపిఎస్డి పిఎస్ నుండి జిల్లా అధికారులకు ఆన్ లైన్ ద్వారా %ఃఅ +శీ% కర్మయోగి పోర్టల్ పై శిక్షణా ఇచ్చారు. ఈ శిక్షణ అనంతరం జాయింట్ కలక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులలో నైపుణ్యం, వృత్తి సామర్థ్యం పెంచుకోవడానికి సాంకేతికలో ప్రతిరోజు వస్తున్న మార్పులకు అనుగుణంగా పనిచేయడానికి హాయ్ గాట్ కర్మయోగి పోర్టల్ ఏర్పాటు చేసిందన్నారు. దీనిలో 10 కోర్సులు ఆన్ లైన్ ప్లాట్ ఫార్మ్ లో ఉంచిందని ప్రభుత్వ సి ఎఫ్ ఎం ఎస్ ఐడి ఉన్న ఉద్యోగులందరూ యాప్ లేదా వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకొని రాబోయే వారంలోగా మూ డు కోర్సులు నేర్చుకొని ఆన్ లైన్ సర్టిఫికేట్ పొంది జిల్లాను ముందంజలో ఉంచాలన్నారు. కాల క్రమంగా మిగిలన కోర్సులు పూర్తి చేయాలన్నా రు. జిల్లా అధికారులు అందరు తమ కార్యాల య పరిధిలో ఉద్యోగులందరూ కోర్సులను పూర్తి చేసే విధంగా పర్యవేక్షించాలన్నారు. కోర్సులు పూర్తి ఎలా చేయాలో అన్నది తెలుసుకోవడానికి యు ట్యూబ్ వీడియో అందుబాటులో ఉన్నద న్నారు..
ఈ శిక్షణా కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వరసిద్ధి వినాయక ఆలయం వార్షికోత్సవం





**గాజువాక : పెన్ పవర్, జూన్ 30:**జివియంసో 87వ వార్డు పరిది సిద్ధార్థ నగర్ లో ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ 87వ వార్డులో ప్రజలకు ఆధ్యాత్మిక భావం పెరిగింది భక్తిశ్రద్ధల తో దేవాలయాలను ఆదారిస్తున్నారని, ఆ భగవంతుని ఆశీస్సులు వారికి ఎల్లవేళలా ఉండాలని ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేసిన కమిటీ వారికి ధన్యవాదములు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు సాగి విజయరామరాజు, దాలయ్య, ఏటియన్ మూర్తి , ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత





**గాజువాక :పెన్ పవర్,జూన్ 30:**రత్న వారి వంటిల్లు నుండి సమతా నగర్ వరకు ప్రధాన రహదారి మధ్యలో గాజువాక నియోజవర్గ శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వం పార్కులుగా అభివృద్ధి శ్రీకారం చుట్టింది . అందులో భాగంగా 73వ వార్డ్ సనత్ నగర్ సీనియర్ సిటిజన్స్ , పిల్లలు ఆడుకునేందుకు గ్రౌండ్ లేకపోవడంతో వాకింగ్ కి పిల్లలు ఆడుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు హరిణి హాస్పిటల్ దగ్గరలో ఉన్న గోడ దగ్గర కొత్త రహదారి గేట్ ఏర్పాటు చేసుకునేందుకు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే వెంటనే స్పందించి స్థానిక అధికారులకు జోనల్ ఆఫీస్ కి ఫార్వర్డ్ చేసి మీరు అడిగిన పని అయ్యేట్టుగా కృషి చేస్తానని అన్నారు.
సమస్య పరిష్కరిస్తానని సానుకూలంగా స్పందించినందుకు స్థానికులు ఎమ్మెల్యకి కృతజ్ఞతలు తెలిపారు ..

## గంజాయి ముద్దాయికి 12 ఏళ్ల జైలుశిక్ష, రూ. 1,20,000జరిమానా...

కొయ్యూరు సీఐ పి. వెంకటరమణ



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 30:** గంజాయి ముద్దాయికి కోర్టు 12 ఏళ్ల జైలు శిక్ష విధించడంతోపాటు, రూ. 1,20,000ల జరిమానా విధించినట్లు కొయ్యూరు సీఐ పి వెంకటరమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2017సం. ఫిబ్రవరి 2న 96 కిలోల గంజాయిని కలిగి ఉన్న నిందితుడు దేవర శివ ను అరెస్ట్ చేయడం జరిగిందని, విచారణ అనంతరం ట్రయల్ దశలో నిందితుడు అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, రావణా పల్లికి చెందిన ముద్దాయి దేవర శివకు విచారణ అనంతరం 2025 జూన్ 30వ తేదీన గౌరవనీయ న్యాయస్థానం 12 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,20,000లు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని వివరించారు.ఈ కేసుకు అప్పటి దర్యాప్తు అధికారి, అప్పటి కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జునరావు కాగా, ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసాద్ వాదనలు వినిపించారన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కొయ్యూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి. వి. రమణ, కొయ్యూరు ఎస్ఐ మాట్లాడుతూ %-% ఎవరైనా గంజాయి వ్యాపారంలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. యువత గంజాయి వంటి అక్రమ విషయాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ మార్గం వైపు వెళ్తే భవిష్యత్తు నాశనం అవుతుందని, అందుకే జాగ్రత్తగా ఉండాలని హితబోధ చేశారు.

## శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం 26వ వార్షికోత్సవ వేడుకలు





**గాజువాక :పెన్ పవర్,జూన్ 30:**బీసీ రోడ్ దయాల్ నగర్ లో కొలువై ఉన్న శిరిడి సాయిబాబా ఆలయం 26వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్తలు తిప్పల నితీష్ , ప్రణీత దంపతుల చేతులు మీదుగా బాబాకి ప్రత్యేక పూజలు. సాయిబాబా హెూమం. మరియు భస్మాభిషేకం. ధర్మకర్తల చేతుల మీదగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి. డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి. చేతుల మీదుగా సాయిబాబాకు క్షీరాభిషేకం. మరియు సాయిబాబాహెూమంలో. పాల్గొని బాబాకి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ 26 సంవత్సరాల క్రితం దయాల్ నగర్ లో షిరిడి సాయిబాబా ఆలయం ప్రతిష్ట చెందిందని అంతేకాకుండా కులమతాలకు అతీతంగా పిలిచిన వెంటనే పలికే దైవంగా బాబా అని స్థానికులు అందరూ బాగా కొలుచుకుంటారని ఆయన సన్నిధికి ఎవరు వచ్చినా పరిపూర్ణ శాంతి ఉంటాదని అన్నారు అంతేకాకుండా భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అని నిత్యం దేవాలయాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఆలయ ధర్మకర్తలు తిప్పల నితీష్ , ప్రణీత దంపతులను అభినందించారు అంతేకాకుండా బాబా సన్నిధానంలో భారీ అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో బాబా అనుగ్రహం పొందిన నాయకులు గాజువాక వైఎస్ఆర్సిపి నాయకులు తిప్పల దేవన్ రెడ్డి. 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి. 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు. తిప్పల అప్పలస్వామి. తిప్పల రమణారెడ్డి. ఆలయ కమిటీ ఎన్.వి నాయుడు. అప్పలనాయుడు రామారావు నారాయణరావు కోటీశ్వరరావు కృష్ణారెడ్డి జగదీష్ భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 9 ఫిర్యాదులు





**వేపగుంట, పెన్ పవర్, జూన్ 30 :** జీవీఎంసీ, జోన్ 8, (పబ్లిక్ గ్రీవెన్స్) ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 9 ఫిర్యాదులు వచ్చాయి. జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలు మేరకు గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 4, ఈఈకి 1, వాటర్ సప్లై ఏఈకి 1, ఏ ఎమ్ హెచ్ ఓకి 1, యు జి డి కి 2 వచ్చాయి. ఫిర్యాదులను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ కి బాధితుల నుంచి విశేష స్పందన

- వినతులు సత్వరమే పరిష్కరించాలివి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 30 :**వి ఎం ఆర్ డి ఎ ప్రజాదర్బార్ కి వచ్చే వినతులు ఎక్కువగా భూ సంబంధితమైనవి వస్తున్నాయ ని, వీటి పరిష్కార విషయంలో నిశిత పరిశీలన అవసరమని, న్యాయబద్ధంగా ఉన్నవాటిని వెంటనే పరిష్కరించాలని వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటిన్ కమిషనర్ విశ్వనాధన్, లు అధికారులను ఆదే శించారు. సోమవారం ఉదయం వి.ఎం.ఆర్. డి. ఎ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కి బాధితుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ ప్రజా దర్బార్ లో వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్స న్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనా థన్ లు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీక రించారు. వారిద్దరూ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన వినతులు సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. ఒకసారి వినతి ఇచ్చిన వారు పదే పదే కార్యాలయం చుట్టూ తిరగకూడదని, బాధి తులకు సత్వర న్యాయం చేయాలని సూచిం చారు . వినతుల పరిష్కారంలో అలసత్వం వ హిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.భూసేకరణకి చెందిన ఫిర్యాదులను లోతుగా పరిశీలించి పారదర్శకంగా పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యాయ పరమైన వాటిని మినహా మిగిలిన ఫిర్యాదులు, వినతులు గడువులోగా పరిష్కరిం చాలని ఆదేశించారు. బాధితుల సమస్యలు స్వయంగా విని ఆయా అంశాలపై సంబంధిత అధికారులకి పలు సూచనలు చేశారు.సోమ వారం ప్రజా దర్బార్ కి మొత్తం ఫిర్యాదులు- 11 వచ్చాయి. వీటిలో ప్లానింగ్ -5 , ఎస్టేట్ - 3, సాంకేతిక విభాగం - 2, ఇతర విభాగం - 1 చొప్పున ఫిర్యాదులు అందాయి.
ఈ ప్రజాదర్బార్ లో జాయింట్ కమిషనర్ కె రమేశ్ గారు,ఎస్టేట్ అధికారి దయానిధి , ప్రధాన గణాంక అధికారి హరి ప్రసాద్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ప్రతివారం అదే ఫిర్యాదులు పునరావృతం కాకుండా చర్యలు

- ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరి ష్కరించాలి
- జివిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో 130 వినతులు
- నగర మేయర్ పీలా శ్రీనివాసరావు




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 30 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”కు 130 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో కమీషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న“ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 130 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 22, 3వ జోన్ కు 25, 4వ జోన్ కు 13, 5వ జోన్ కు 12, 6వ జోనుకు 11, 8వ జోన్ కు 14, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 31 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ಡ% అకౌంట్సు విభాగము నకు 03, రెవెన్యూ విభాగమునకు 15, ప్రజారో గ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగ మునకు 60, ఇంజినీరింగు విభాగమునకు 33, మొక్కల విభాగమునకు 02, యుసిడి విభాగ మునకు 09 కలిపి మొత్తంగా 130 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులకు సంబం ధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యా చరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరి ష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, సిటీ ప్లానరు మీనాకు మారి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి. సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, సంపత్ కుమార్, కె .శ్రీనివాసరావు, కృష్ణారావు, కార్యనిర్వాహక ఇంజినీరు రత్నాకరరెడ్డి, డి డి హెచ్ ఎం. దామోదర రావు, యు సి డి - ప్రాజెక్ట్ ఆఫీసర్ డి. లక్ష్మి, డిపిఓ లు ఎమ్.వి.డి ఫణి రామ్, ఎల్ సురేష్, సివిఓ డాక్టర్ ఎన్. కిషోర్, డీసీపీ హరిదాస్, ఏసీపీ లు తిరుపతి రావు, రామక్రిష్ణ, రామలింగేశ్వర రెడ్డి, వెంకటేశ్వ రరావు, శాస్త్రి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఆర్ఎఫ్ఓ హనుమం తరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత అపార్ట్ మెంట్లకు పెరిగిన గిరాకీ... ఎగిరి గంతేసి అగ్రిమెంట్లు చేసుకుంటున్న బిల్డర్లు




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో పాత అపార్ట్ మెంట్లకు డిమాండ్ పెరుగుతుందా? అంటే అవుననే అంటున్నారు. నాలుగు దశాబ్దాల క్రితం హైదరాబాద్ నగరం పెద్దగా విస్తరించలేదు. అయితే హైదరాబాద్ లో అప్పటికింకా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందలేదు. మూడు దశాబ్దాల క్రితం అప్పుడప్పుడే ఐటీ రంగం ఊపందుకుంటుంది. దీంతోపాటు కార్పొరేట్ సిటీగా హైదరాబాద్ నగరం వృద్ధి చెందుతుందన్ననమ్మకం పెట్టుబడి దారుల్లో కలిగింది. అప్పటికే కేంద్ర ప్రభుత్వంలో నడిచే అనేక పరిశ్రమలు ఉన్నాయి. దీనికి తోడు మెడికల్ రంగానికి అడుగులు పడటంతో అపార్ట్ మెంట్ల సంస్కృతి విస్తరించింది. 1980వ దశకంలో అపార్ట్ మెంట్లు ప్రారంభమయినప్పటికీ 1990 నాటికి కొంత అపార్ట్ మెంట్లు ఊపందుకున్నాయి.

**నడిబొడ్డున ఉండటంతో...**

అప్పట్లో నగరం విస్తరించకపోవడంతో పాత అపార్ట్ మెంట్లన్నీ ఇప్పుడు నగరం నడి బొడ్డున ఉన్నాయి. ఆబిడ్స్, లక్డీకాపూల్, అమీర్ పేట్ వంటి ప్రాంతాలతో పాటు తర్వాత ఐటీ రంగం బూమ్ తో ఏర్పడిన మాదాపూర్ లో కూడా అపార్ట్ మెంట్లు వెలిశాయి. అయితేఅప్పట్లో కొన్నిబడా సంస్థలు మాత్రమే అపార్ట్ మెంట్లు నిర్మించేవి. ఎక్కువగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టేవి. అప్పటికింకా ట్రిపుల్ బెడ్ రూమ్ ల సంస్కృతి రాలేదు. ఎక్కువగా సింగిల్, డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలు మాత్రమే జరిగాయి. అయితే అవి ఇప్పటికి పాత బడిపోయాయి. కానీ వాటి విలువ ఏ మాత్రం తగ్గలేదంటారు రియల్ నిపుణులు. ఆ అపార్ట్ మెంట్ ను కూల్చి తిరిగి నిర్మాణం చేపట్టి ఫ్లాట్ యజమానులకు కొత్తవి నిర్మించి ఇస్తామని ఆఫర్లు ఇస్తున్నారు.

**భారీ ఆఫర్లతో...**

నిర్మాణ వ్యయం మాత్రం తామే భరిస్తామని అనేక మంది ముందుకు వస్తున్నారు. నాడు ఐదు నుంచి పది లక్షలు పెట్టి కొనుగోలు చేసిన ఫ్లాట్లు ఒక సంవత్సరం నిర్మాణానికి వదిలేసినా తమ ఫ్లాట్ విలువ కోటి రూపాయలకుపైగానే పలుకుతుందని కొందరు అంగీకరిస్తున్నారు. అంతే కాదు కొత్త ఫ్లాట్ అప్పగించేంత వరకూ అప్పటి వరకూ అద్దెఇంట్లో ఉండాల్సి వస్తే వాటిని కూడా తాము చెల్లిస్తామని బిల్డర్లుముందుకు వస్తున్నారని అంటున్నారు. రీ కన్‌స్ట్రక్షన్స్ ఇప్పుడు చాలా చోట్ల ప్రారంభయ్యాయని, పాత భవనంలో లీకేజీలు కూడా వస్తుండటంతో ఫ్లాట్ల యజమానులు కూడా ఎగిరి గంతేసి సంతకాలు పెడుతున్నారట. ఓల్డ్ అపార్ట్ మెంట్లకు ఇప్పుడు గిరాకీ పెరగడానికి కారణం అదే. స్థలం విలువ పెరగడంతో బిల్డర్ల దృష్టి వీటిపై పడిందంటున్నారు. సో.. ఓల్డ్ ఈజ్ గోల్డ్ అంటే ఇదేనేమో.

## సూపర్ సిక్స్ పూర్తిగా అమలు చేస్తే ఏడాదికి నిధులు ఎంత కావాలో తెలిస్తే?




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం ప్రభుత్వం సంక్షేమ క్యాలెండర్ ను విడుదల చేస్తామని ఇటీవల జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో ప్రకటించింది. ఎప్పుడెప్పుడు ఏ పథకం మంజూరు చేస్తామన్నది స్పష్టంగా ప్రకటిస్తామని చెప్పింది. కానీ నెలలు గడుస్తున్నా సంక్షేమ క్యాలెండర్ మాత్రం విడుదల కాలేదు. ఇందుకు నిధుల లేమి ప్రధాన కారణమని తెలుస్తోంది. నిధులు లేక ఆంధ్రప్రదేశ్ ఖజానా వెలవెలబోతుంది. ఇప్పటికే లక్ష 60 వేల కోట్ల రూపాయలకు పైగానే ఏడాదిలో అప్పులు చేసింది. మరొక వైపు సంక్షేమ పథకాలను అమలు చేసే తేదీలన ముందుగా ప్రకటిస్తే ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచించి కొంత వెనక్కు తగ్గినట్లు కనిపిస్తుంది.

**ఒక్కొక్క పథకాన్ని...**

అయితే చంద్రబాబు మాత్రం నిధులను చూసుకుని సంక్షేమ పథకాలను అమలు చేయాలని నిర్ణయించి ఈ మేరకు అప్పటి కప్పుడు పథకాన్ని అమలు చేసే తేదీని మాత్రం ప్రకటిస్తున్నారు. సూపర్ సిక్స్ లో ఇంకా కొన్ని హామీలు మిగిలిపోయాయి. ఇప్పటి వరకూ నాలుగు వేల రూపాయల పింఛను, దీపం పథకం కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాలను అమలుచేశారు. ఇక అన్నదాతల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని జులై మొదటి వారంలో నిధులు విడుదల చేసే అవకాశముంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు ఎప్పుడు విడుదల చేస్తే అప్పుడు తాము కూడా వాటితో కలిపి విడుదల చేయాలని భావిస్తుంది. అయితే ఇందుకు తేదీ మాత్రం ఖరారు కాలేదు.

**నిధులు అందుబాటును బట్టి...**

జులై మొదటి వారంలో విడుదల చేసే అవకాశముందని అధికారులు చెబుతున్నా అది కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు విడుదల చేయడాన్నిబట్టి ఉంటుంది. ఇక మరో ముఖ్యమైన హామీ మహిళలకు ఉచిత బస్సు పథకం. ఈ ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15వ తేదీ నుంచి అమలు చేస్తామని చంద్రబాబు డేట్ ఫిక్స్ చేశారు. అంటే ఈ పథకంకూడా గ్రౌండింగ్ డేట్ ఫిక్సయినట్లే. అయితే మిగిలిన పథకాల మాటేమిటి? విడుదలచేస్తామన్న సంక్షేమ క్యాలెండర్ ఎందుకు విడుదల చేయడం లేదంటూ కొందరు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. కానీ నిధులు అందుబాటులోకి వచ్చినప్పుడు ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ వెళతామని,ఒక్కసారి మొదలు పెడితే ఏడాదిలో భారంగా మారి ఇబ్బందులు ఎదురవుతాయని టీడీపీ నేతలంటున్నారు. మొత్తం మీద వెల్ఫేర్ క్యాలెండర్ ప్రకటించాలని అడిగిందెవరు? వాళ్లంతట వాళ్లే చెప్పి ఎందుకు వెనక్కు తగ్గారని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి.

# 70 కోట్లు ఖర్చు పెట్టిన.. కొండా మురళీ మరో దుమారం!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత, మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృష్టిస్తున్నాయి. వరంగల్‌లో జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాను 16 ఎకరాల భూమిని అమ్మి రూ. 70 కోట్ల వరకు ఖర్చు చేశానని, రాజకీయంగా గెలిచేందుకు ఎవరి మీదా ఆధారపడలేదని స్పష్టం చేశారు. "నాకింకా 500 ఎకరాల భూమి ఉంది. ఎవరి డబ్బులు అవసరం లేదు. నన్ను ఇబ్బంది పెట్టాలని చూస్తే, పరిణామాలు తీవ్రంగా ఉంటాయి" అంటూ కొండా మురళి గట్టిగా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.

**కాంగ్రెస్‌లోనే ఒత్తిడులు, కుట్రలు?**

తమను సైడ్ చేయాలని కొందరు కాంగ్రెస్ సీనియర్ నేతలు కుట్ర చేస్తున్నారని మురళి ఆరోపించారు. కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి వంటి నేతలపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వీరి వెనుక పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. ఈ విషయాలన్నీ పార్టీ హైకమాండ్‌కు తెలియజేశానని, న్యాయం కోసం పోరాడుతానని మురళి పేర్కొన్నారు.

**గాంధీ భవన్‌లో విచారణ.. తగ్గని హవా**

కొన్ని రోజుల క్రితం కొండా మురళి గాంధీభవన్‌లోని క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరయ్యారు. అయితే అక్కడ వివరణ ఇచ్చిన తర్వాత కూడా ఆయన ధోరణిలో మార్పు రాలేదు. "నన్ను తొక్కాలని చూస్తే చూస్తూ ఊరుకోను. నేను ఏదైనా చేయగలను, ఎన్నో చేశాను" అంటూ స్వేచ్ఛగా వ్యాఖ్యానించారు.

**"సురేఖకు ఆదాయం లేదు.. ఖర్చులన్నీ నేనే భరిస్తున్నా"**

తన భార్య కొండా సురేఖకు ఆదాయం రాని శాఖలను అప్పగించారని మురళి ఆరోపించారు. "దేవాదాయ శాఖలో దేవుడు మాత్రమే ఉంటాడు. రూపాయి ఆదాయం ఉండదు. పర్యావరణ శాఖలో చెట్లు, గుట్టలు తప్ప వేరేం ఉండవు. అలాంటప్పుడు ఆదాయం ఎలా వస్తుంది? ఆమెకు ప్రతి నెల ఖర్చులకు ఐదు లక్షల వరకు నేనే పంపిస్తున్నా" అని వివరించారు.

**రాజకీయ సంకేతాలేనా?**

కొండా మురళి వ్యాఖ్యల వెనుక రాజకీయంగా కొన్ని సంకేతాలు ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలని, కాంగ్రెస్ లో తాను గుర్తించబడాలని ఆయన ప్రయత్నిస్తున్నారా? లేక భవిష్యత్ రాజకీయ మార్గానికి ముహూర్తం వేస్తున్నారా? అనే చర్చ చురుకుగా సాగుతోంది.కొండా మురళి వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సునామిలా మారాయి. పార్టీ శ్రేణుల్లో కలకలం, రాజకీయ విశ్లేషణల్లో ఊహాగానాలు... అన్నీ కలసి ఈ వ్యవహారాన్ని మరింత కీలకంగా మార్చాయి. ఇలాంటి సమయంలో పార్టీ హైకమాండ్ ఎలా స్పందిస్తుందో, మురళి తదుపరి ప్లాన్ ఏమిటో వేచి చూడాల్సిందే.

# ఫస్ట్ టైం ఎమ్మెల్యేలూ.. రావెలను చూసి నేర్చుకోండయ్యా?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో 2024లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కూటమి పార్టీల నుంచి అనేక మంది కొత్త వారు ఎన్నికయ్యారు. దాదాపు ఎనభై మందికి పైగా ఫస్ట్ టైం ఎమ్మెల్యేగా గెలిచిన వారున్నారు. అయితే వీరు మాజీ మంత్రి రావెల కిశోర్ బాబును చూసి నేర్చుకోవాలి. అలాగే తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి చేపట్టిన వారు సయితం రావెల కిశోర్ బాబును చూసి తమ నడవడికను మార్చుకోవాలి. ఎందుకంటే రావెల కిశోర్ బాబు రాజకీయ జీవితం కొత్తతరం నేతలకు ఒక పాఠంగా చెప్పొచ్చు. ఎలా ఉండకూడదో ఆయనను చూసి నేర్చుకోవాలి. గెలుపు తర్వాత గర్వం తలెకెక్కితే రావెలకు పట్టిన గతి భవిష్యత్ లో పట్టక తప్పదన్నది ఆయనను చూసి నేర్చుకోవాలి.

**2014లో రాజకీయాల్లోకి వచ్చి...**

2014లో రావెల కిశోర్ బాబు రాజకీయ రంగంలోకి కాలు మోపారు. మచి టైం చూసుకుని ఐఆర్ఎస్ అధికారిగా ఉన్నప్పటికీ సామాజికవర్గం కోణంలో రావడంతోనే తెలుగుదేశం పార్టీలో చేరి ప్రత్తిపాడు టిక్కెట్ ను కొట్టేశారు. తొలి ఎన్నికలోనే గెలుపు రుచి చూశాడు. దానికి తోడు ఐఆర్ఎస్ మాజీ అధికారి కావడంతో 2014మంత్రివర్గంలో చంద్రబాబు రావెల కిశోర్ బాబుకు తన కేబినెట్ లో చోటు కల్పించారు. కుదురుగా ఉండాల్సిన రావెల గెలుపు తర్వాత మైండ్ సెట్ మారిపోయింది. ఇక నియోజకవర్గంలో తనకు తిరుగు లేదని భావించారు. ప్రజలు తన వద్దకు వచ్చి మోకరిల్లడంతో పాటు కార్యకర్తలు తన వెంట తిరుగుతుండటాన్ని బలహీనతగా భావించి కష్టాలను కొని తెచ్చుకున్నారు.

**పార్టీలు మారినా..?**

ఫలితంగా మంత్రి పదవిని పోగొట్టుకున్నారు. 2019 ఎన్నికలకు ముందు జనసేన పార్టీలో చేరి మళ్లీ ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి చేరి పోటీ చేసి ఓటమి పాలయ్యాడు. తర్వాత 2022 లలో భారతీయ జనతా పార్టీలో చేరారు. తర్వాత 2024 ఎన్నికలకు ముందు రావెల కిశోర్ బాబు బీజేపీకి రాజీనామాచేసి వైసీపీలో చేరిపోయారు.

అంతకుముందు బీఆర్ఎస్ పార్టీలో చేరి ఏపీ పార్టీలో కీలక నేతగా ఎదిగారు. 2024లో వైసీపీ ఓటమి పాలు కావడంతో కొన్నాళ్ల నుంచి ఆయన కనిపించడం లేదు. వైసీపీకి కూడా రాజీనామా చేశారు. ఇలా దాదాపు అన్నిపార్టీలను చుట్టివచ్చిన రావెల కిశోర్ బాబు 2014 లో ఫస్ట్ టైం ఎమ్మెల్యేగా గెలిచిన వేసినతప్పటుడుగులతో ఇప్పటి వరకూతిరిగి కోలేదు. ఆయన కెరీర్ ఫస్ట్ టైం ఎమ్మెల్యేలకు కేస్ స్టడీస్ గా చెప్పాలి.

# ఇద్దరూ మాజీ ఎమ్మెల్సీలే.. ఇద్దరూ సీనియారిటీ..

# సిన్సియారిటీలో ముందున్న వారే




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ జనతా పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో అధ్యక్ష పదవికి విధేయులను ఎంపిక చేసింది. ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు ఇటీవల బీజేపీలో పెత్తనం సాగిస్తున్నారన్న కార్యకర్తల మనోభిష్టానికి అనుగుణంగా పార్టీతో సుదీర్ఘకాలం అనుబంధంగా ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేసింది. ట్రాక్ రికార్డు చూసి మరీ పార్టీలో అంకిత భావంతో పనిచేస్తున్న వారికి మాత్రమే పదవులను కట్టపెట్టింది. రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షుల ఎంపిక చూస్తే ఇదే అర్థమవుతుంది. ఇద్దరిదీ బీజేపీతో అనుబంధం ఈనాటిది కాదు. పదవులు వచ్చినా రాకపోయినా జెండాను వదలకుండా పార్టీ కోసం నిరంతరం శ్రమించిన వారే కావడంతో వారినే అందలం ఎక్కించింది. దీంతో కమలం క్యాడర్ కూడా ఖుషీ అవుతుంది.

**మాధవ్ ఎంపికతో...**

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ ను పార్టీ నాయకత్వం ఎంపిక చేసింది. మాధవ్ ఉత్తరాంధ్ర ప్రాంతానికిచెందిన బీసీ సామాజికవర్గానికి చెందిన వారు. ఆయన తండ్రి చలపతి రావు కూడా కొన్ని దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. చలపతిరావు పార్టీలో ప్రస్తుతం ఉన్న సీనియర్ నేతలందరికీ సుపరిచితులు. ఆయన కుమారుడే మాధవ్. మాధవ్ పూర్తి పేరు పోకల వంశీ నాగేంద్ర మాధవ్.విశాఖపట్నానికి చెందిన నేత. మాధవ్ 2017లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తిరిగి 2023లో ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయారు. మాధవ్ కుటుంబం తొలి నుంచి కాషాయం కండువాను కప్పుకునే ఉండేది.

**న్యాయవాది రామచందర్ రావును...**

ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరు ఖరారు అయింది. రామచందర్ రావు కూడా తొలి నుంచి బీజేపీ కార్యకర్త స్థాయి నుంచి నాయకుడిగా ఎదిగారు. ఆయన ఆర్ఎస్ఎస్ నేపథ్యం కలిగిన నేత కూడా. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థినేతగా ఎదిగి తర్వాత భారతీయ యువమోర్చా తొలి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ గా కూడా రామచందర్ రావు గతంలో న్యాయసేవలను అందించారు. రామచందర్ రావు 2015లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో మహబూబ్‌నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచి ఎమ్మెల్సీ అయ్యారు. పార్టీలో అనేక పదవులనుపొందిన ఎన్. రామచందర్ రావును పార్టీ అధ్యక్షుడిగాఎంపిక చేసింది. సీనియారిటీ,సిన్సియారిటీకి మాత్రమే రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్ష పదవికి ఎంపిక చేసింది. ఇద్దరూ మాజీ ఎమ్మెల్సీలే కావడం విశేషం. ఇద్దరూ మరికాసేపట్లో నామినేషన్లను దాఖలు చేస్తారని పార్టీవర్గాలు వెల్లడించాయి.

# తెలంగాణ బీజేపీకి షాక్ : రాజాసింగ్ రాజీనామా..

**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా రామచంద్రరావును పార్టీ అధిష్టానం నియమించినట్లు ఇంకా అధికారిక ప్రకటన వెలువడక ముందే బీజేపీలో తీవ్ర కలకలం రేగింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రామచంద్రరావును అధ్యక్షుడిగా ప్రకటించిన కొద్ది గంటల్లోనే ఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

రాజాసింగ్ రాజీనామాకు ప్రధానంగా రెండు కారణాలున్నట్లు తెలుస్తోంది. ఒకటి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రామచంద్రరావు నియామకం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. క్షేత్రస్థాయిలో పట్టు లేని వ్యక్తిని అధ్యక్షుడిగా నియమిస్తే పార్టీకి ప్రయోజనం ఉండదని రాజాసింగ్ బహిరంగంగానే ప్రశ్నించారు. అధిష్టానం తీసుకుంటున్న ఈ నిర్ణయాల వల్లే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసే బలాన్ని సాధించలేకపోతుందని ఆయన మండిపడ్డారు.

**అధ్యక్ష పదవి దక్కకపోవడమే కారణమా?**

రెండో కారణం, రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను పరిగణనలోకి తీసుకోకపోవడం పట్ల రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి చెందారు. బీజేపీలో ఫైర్ బ్రాండ్ లీడర్‌గా పేరుపొందిన రాజాసింగ్, గతంలోనూ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. హైదరాబాద్ లాంటి కీలక ప్రాంతంలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. తనను పక్కనపెట్టి రామచంద్రరావును నియమించడం పట్ల ఆయన తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది. రాజీనామా లేఖను ప్రస్తుత బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డికి పంపిన రాజాసింగ్, అధిష్టానం వైఖరి సరిగా లేకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నానని వెల్లడించారు.

**అధిష్టానం ఆగ్రహం, క్రమశిక్షణ చర్యలు?**



ఇటీవలి కాలంలో రాజాసింగ్ పార్టీ అధిష్టానంపై బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. తెర వెనుక జరుగుతున్న విషయాలను కూడా ఏమాత్రం మొహమాటం లేకుండా చెప్పేస్తున్నారు. దీంతో అధిష్టానం ఆయనపై ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన తన వైఖరిని మార్చుకోకపోవడంతో క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉందని కూడా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఆయన రాజీనామా మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది.

**రాజాసింగ్ రాజీనామా ఆమోదిస్తారా?**

గోషామహల్ నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రాజాసింగ్, తన రాజీనామా లేఖను కిషన్ రెడ్డికి పంపించారు. మరి కిషన్ రెడ్డి ఈ లేఖను ఆమోదిస్తారా, లేదా అధిష్టానం నిర్ణయానికి వదిలేస్తారా అనేది వేచి చూడాలి. రాజాసింగ్ రాజీనామా తెలంగాణ బీజేపీలో ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

# టీడీపీ సమావేశంలో పెద్దిరెడ్డి కలకం ..!



**హైదరాబాద్ పెన్ పవర్:** టీడీపీ నాయకులతో ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ భూత, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా ఆయన నాయకులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో ఉంటున్న వారు.. ఉండని వారు.. అంటూ పెద్ద ఎత్తున పేర్లను కూడా చదవి వినిపించారు. అంతేకాదు.. తనకు సలహాలు ఇస్తున్నవారిపైనా సీరియస్ కామెంట్లే చేశారు. మరోవైపు.. కూటమి సఖ్యత, కేంద్రంతో కలిసి ఉన్న విధానాలను కూడా చంద్రబాబు వివరించారు.

ఇతమిత్థంగా చెప్పాలంటే.. టీడీపీ భవిష్యత్తును చంద్రబాబు ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. అంటే.. మొత్తంగా టీడీపీపైనే చర్చ సాగింది. కానీ.. ఈ సమావేశంలో రెండు చిత్రమైన వ్యవహారాలు వెలుగు చూశా యి. మెజారిటీ నాయకులు ఈ రెండు విషయాల చుట్టూనే చర్చించుకున్నారు. 1) అత్యంత కీలకమైన సమావేశం అంటూ.. నాలుగు రోజుల ముందుగానే చెప్పినా.. 56 మంది నాయకులు డుమ్మా కొట్టడం.. కొందరు వచ్చి మధ్యలోనే జారు కోవడం. ఈ విషయం నాయకుల మధ్య తీవ్ర చర్చ గా మారింది.ఇక, దీనికి మించి మరో కీలక విషయం కూడా చర్చకు వచ్చింది. నాయకులు వారిలో వారు చర్చించుకోవ డం కనిపించింది. అదే.. వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన కామెంట్లు. దీనిపైనే ఎక్కువగా చర్చించుకున్నారు. వాస్తవానికి ఇంత పెద్ద విస్తృత సమావేశం నిర్వహించడంపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేకపోయినా.. ఎన్నికలకు నాలుగు సంవత్సరాలు ఉండగా నిర్వహించడం పైనే సందేహాలు వచ్చాయి. ఈ సమయంలో నాయకులు సమావేశంలో ఉండగానే.. వారి ఫోన్లకు కీలక సమాచారం అందింది.అదే పెద్దిరెడ్డి చేసిన కామెంట్. దీంతో అందరి దృష్టి దానిపై పడింది. వచ్చే ఎన్నికలు 2029లో జరగాల్సి ఉండగా.. పెద్దిరెడ్డి మాత్రం ఈ ఎన్నికలు 2027లోనే జరిగే అవకాశం ఉందని.. తమకు విశ్వసనీయ సమా చారం కూడా ఉందని మీడియాతో వ్యాఖ్యానించారు. దీంతో ఒక్కసారిగా నాయకులు దీనిపై నే ఎక్కువగా దృష్టి పెట్టారు. ఇది నిజమేనా? అంటూ.. మీడియాను కూడా ఆరా తీయడం కనిపించింది.

అయితే.. వాస్తవానికి ఇలా జరిగే అవకాశం లేదని, 2029లోనే జరుగుతాయని గతంలో కూడా చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు. కానీ, ఎన్నికలకు ఏడాది ముందే ఆయన ఎన్నికలపై సుదీర్ఘ ప్రసంగం చేయడం.. ఇదే సమయంలో పెద్దిరెడ్డి వ్యాఖ్యలు బయటకు రావడం వంటివి మాత్రం తమ్ముళ్ల మధ్యతీవ్ర చర్చనే లేపాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# 'కిరణ్ సార్'కి పాలిటిక్స్ కలిసి రావట్లేదే!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చిట్ట చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి. గత పదేళ్లుగా ఆయనకు రాజకీయాలు కలిసి రావడం లేదా? ఏది పట్టుకున్నా.. ఆయనను అదృష్టం వరించడం లేదా? తాజాగా కూడా ఏపీ బీజేపీ పగ్గాలు గట్టిగా పట్టుకునే అవకాశం వచ్చిందని భావించినప్పటికీ.. చివరి నిముషంలో కీలక కారణంతో అవి తప్పిపోయాయా? అంటే.. ఔననే అంటున్నారు పరిశీలకులు.వాస్తవానికి ఉమ్మడి ఏపీలో స్పీకర్‌గా పనిచేసిన కిరణ్‌కుమార్.. అందరికీ తెలిసిన నాయకుడే. ఇక, వైఎస్ రాజశేఖరరెడ్డి ఆకస్మిక మరణం తర్వాత.. రాష్ట్రంలో రోశయ్య సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అయితే.. ఆయనపై పెరిగిన అసంతృప్తి.. తదుపరి కారణాలతో నల్లారిని కాంగ్రెస్ పార్టీ అప్పట్లో ముఖ్యమంత్రిగా ఎంచుకుంది. ఆయనే ఉమ్మడి ఏపీ చివరి సీఎం. అయితే..రాష్ట్ర విభజనను తీవ్రంగా విభేదించిన నల్లారి.. రాష్ట్ర విభజన అనంతరం కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారు.ఈ క్రమంలోనే ఆయన %-%సమైక్య ఆంధ్ర%-% పేరుతో సొంత పార్టీని పెట్టుకున్నారు. 2014 ఎన్నికల్లో ఆయన పోటీలో లేకుండా.. పలువురిని పోటీలో పెట్టారు. కానీ, ఎవరూ కూడా



డిపాజిట్ దక్కించుకోలేకపోయారు. దీంతో సదరు పార్టీ మూసేశారు. ఆ తర్వాత.. కిరణ్.. సైలెంట్ అయ్యారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత.. ఆయన తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో ఆయనకు రాజ్యసభ ఇస్తారన్న ప్రచారం జరిగింది. కానీ, ఎలాంటి ఊసూ కనిపించలేదు.

దీంతో మళ్లీ యూటర్న్ తీసుకున్న కిరణ్.. బీజేపీలో చేరారు. ఎట్టకేలకు గత 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట(కడప జిల్లా. కానీ, కిరణ్‌ది చిత్తూరు జిల్లా) నుంచి పోటీ చేసేందుకు చాన్స్ చిక్కింది. కానీ.. ఆ ఎన్నికల్లో ఆయన పరాజయం పాలయ్యారు. ఇక, అప్పటి నుంచి పెద్దల సభపై ఆశ పెట్టుకున్నా.. ఫలించలేదు. ఇంతలో ఏపీలో బీజేపీ చీఫ్ పోస్టు ఖాళీ అవుతోందని తెలియగానే.. కిరణ్ తన ప్రయత్నం తాను చేశారు. అయితే.. ఆర్ ఎస్ ఎస్ వాదాన్ని వంటబట్టించుకున్నవారికే.. ఇప్పుడు రాష్ట్రాల్లో పదవులు ఇస్తున్న నేపథ్యంలో చివరి నిముషంలో కిరణ్‌కు అదృష్టం దూరమైందని అంటున్నారు.

# ఏపీలో మంత్రులకు 'వర్క్ ఫ్రం హోం'



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో చిత్రమైన నిర్ణయం తీసుకుంది కూటమి ప్రభుత్వం. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో మంత్రులకు %-%వర్క్ ఫ్రం హోం%-% ఇస్తూ.. సీఎం చంద్రబాబు ప్రకటించారు. అయితే.. ఇది అందరికీ వర్తిస్తుందా? లేక.. టీడీపీ పరివారానికే పరిమితం అవుతుందా? అన్నది క్లారిటీ లేదు. కానీ.. మౌఖికంగా మాత్రం చంద్రబాబు మంత్రులు అందరూ ఇక నుంచి నెల రోజుల పాటు వర్క్ ఫ్రం హోం చేయండి అని తేల్చి చెప్పారు.అంతేకాదు.. ముఖ్యమైన ఫైళ్లను, లేదా పనులను మాత్రమే ఈ నెల రోజుల కాలంలో చూడాలని కూడా సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇతర విషయాలేవీ పెట్టుకోవద్దన్నారు. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు ఉన్నా.. ఆడంబరాలకు పోయి.. సమయం వృధా చేసుకోవద్దని కూడా ఆయన సూచించారు. ఈ నెల రోజులు కూడా ప్రత్యేకంగా కేటాయించాలని.. సాయంత్రం పూట మాత్రమే ఇంటికి పరిమితమై.. వర్క్ ఫ్రం హోం చేసుకోవాలని తేల్చి చెప్పారు. సోమవారం ఉదయం మంత్రులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

**ఎందుకీ నిర్ణయం?**

ఎంతో ఆసక్తిగా మారిన ఈ వర్క్ ఫ్రం హోం నిర్ణయం వెనుక.. చంద్రబాబు చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఉంది. ఈ కార్యక్రమాన్ని బుధవారం నుంచి చేపట్టనున్నారు. తద్వారా.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించనున్నారు. ఇంటింటికీ వెళ్లే నాయకులు.. ప్రజల ను కలుసుకుని.. వారికి అందిన ఫలాలు.. ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని సమగ్రంగా వివరిస్తారు. ఈ క్రతువులో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఖచ్చితంగా పాల్గొనాల్సిందేనని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.ఇతర పర్యటనలు పెట్టుకోవడం మానుకోవాలన్నారు. దీంతోపాటు.. అమరావతికి కూడా తరచుగా రావాల్సిన అవసరం లేదని.. ఎప్పుడైనా అవసరమైతే.. మాత్రమే తాను పిలుస్తానన్నారు. అయితే.. ఇంపార్టెంట్ ఫైళ్ల వ్యవహారాన్ని మాత్రం ఇంటి నుంచే చేయాలన్నారు. కానీ.. సుపరిపాలన కార్యక్రమాన్ని మాత్రం సక్సెస్ చేయాలని తేల్చి చెప్పారు.

# నాని ఒంటరయ్యారా? కలిసే వారు ఎవరు? కనీసం పలకరింపులూ లేవుగా?




**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి ఆళ్లనాని తెలుగుదేశం పార్టీలో చేరి కొన్ని నెలలవుతుంది. అయినా సరే తెలుగు తమ్ముళ్లు మత్రం ఆయనను తమ నేతగా పరిగణించడం లేదు. పార్టీ కార్యక్రమాలకు కూడా ఆళ్ల నానికి ఆహ్వానం లేదు. ఇంతోటి దానికి పార్టీ మారడం ఎందుకు? టీడీపీలో చేరడం ఎందుకు ? అని నాని అనుచరులే ప్రశ్నిస్తున్నారు. గత కొన్నేళు ్లగా ఆళ్ల నాని అనుచరులుగా ఉన్న వారిని కూడా టీడీపీ కార్యాలయం దరిదాపుల్లోకి కూడా రానివ్వడం లేదట. ఏలూరు నియోజకవర్గం నేతలు ఎంతగా వ్యతిరేకిస్తున్నారో ఇప్పటికే ఆళ్ల నానికి అర్థమయి ఉంటుంది. అయితే ఆళ్ల నాని పార్టీని ఎందుకు వీడినట్లు? జగన్ ఇచ్చిన ప్రాధాన్యతను మరిచి అదృష్టాన్ని వెతుక్కుంటూ వెళ్లింది ఎందుకు? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి.

**అసంతృప్తికి గురయి...**

నిజానికి కి ఆళ్లనానికి ఇప్పటికిప్పుడు పార్టీ మారాల్సిన అవసరం లేదు. ఆయనను లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం చర్యలకు కూడా దిగదు. ఎందుకంటే ఆయన సామాజికవర్గంతో పాటు ఆళ్లనాని అధికారంలో ఉన్నప్పుడు కూడా వివాదాలకు దూరంగా ఉండటమే కారణం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో మంచి పదవులే లభించాయి. అసలు ఆళ్లనానిని ఎమ్మెల్సీ చేసింది జగన్. తర్వాత 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత తొలి మంత్రివర్గంలోనే కీలకమైన వైద్య ఆరోగ్యశాఖను అప్పగించడమే కాకుండా ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా అప్పగించారు. రెండో విడత విస్తరణలో మాత్రం ఆళ్ల నాని మంత్రి పదవిని కొనసాగించకపోవడంతో కొంత అసంతృప్తికి గురయ్యారు.అందువల్లనే పార్టీ మారినట్లు అనిపిస్తుందని భావించాల్సి వస్తుంది.

**వైసీపీలో ఒక వెలుగు వెలిగి...**

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆళ్ల నానికి ఏలూరు జిల్లాలో కూడా కీలక బాధ్యతలను జగన్ అప్పగించారు. కాపు సామాజికవర్గం నేత కావడంతో మంచి ప్రయారిటీ ఇచ్చారు. అయితే అదే అదనుగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలపై అక్రమ కేసులు పెట్టించడంలో ఆళ్ల నాని అత్యుత్సాహం చూపించారన్న విమర్శలున్నాయి. అయితే అది దిగువ స్థాయి నేతలపైనేనని అంటారు. ఆళ్ల నాని టీడీపీలో చేరే సమయంలోనే అనేక మంది అభ్యంతరాలు నేరుగా అధినాయకత్వానికి తమ అసంతృప్తిని తెలియజేశారు. అయినా నాయకత్వం అనేక అవసరాల దృష్ట్యా నాని మెడలో కండువా కప్పేసింది. ఇప్పుడు టీడీపీ నేతలంతా ఒక్కటయ్యారు. అందరూ దూరం పెట్టడటంతో ఏకాకిగా మారారు.

**సింగిల్ గానే ఉంటూ...**

నిజానికి పశ్చిమ గోదావరి జిల్లాలో ఆళ్ల నాని అవసరం టీడీపీకి లేదు. సీనియర్ నేతలు అనేక మంది ఉన్నారు. కాపు సామాజికవర్గ నేతలతో పాటు అనుభవమున్న లీడర్లు కూడా అక్కడ ఎన్నాళ్ల నుంచో ఉన్నారు. మరో వైపు జనసేన పార్టీ నుంచి కూడా బలమైన నేతలున్నారు. టీడీపీ, జనసేన నేతలను దాటుకుని టీడీపీలో రాజకీయంగా పశ్చిమ గోదావరి జిల్లాలో ఎదగడం అంత సులువు కాదు. కానీ ఆళ్ల నాని సాహసం చేశారనే చెప్పాలి. పార్టీ మారిన తర్వాత ఆళ్ల నానిని పట్టించుకునే వారు లేరు. జనాలతో పాటు ఏ పార్టీ నేతలు ఆయనను కలవడానికి కూడా రాకపోవడంతో ఆయన ఒంటరిగానే కాలం వెళ్లబుచ్చుతున్నారు. అందుకే పార్టీ మారేటప్పుడు భవిష్యత్ ను చూసుకుని అడుగులు వేయాలంటారు. కానీ నాని మాత్రం ఏ ఆశించి మారారో కానీ, ప్రస్తుతం ఆయన సింగిల్ అయ్యారు.

# అవసరమైతే వేరే రాష్ట్రాల్లోని ఫోన్లు ట్యాప్ చేసేలా కేంద్రం ప్లానింగ్?



**హైదరాబాద్ పెన్ పవర్:** పెద్ద ఎత్తున చర్చకు దారి తీసే ఒక అంశాన్ని కేంద్రంలోని మోడీ సర్కారు తెర మీదకు తీసుకొచ్చింది. ఇప్పటికే తెలంగాణలో బీఆర్ఎస్ సర్కారు హయాంలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతంపై రచ్చ నడుస్తున్న వేళ.. ఫోన్ ట్యాపింగ్ అంశంపై కేంద్రం కొత్త ముసాయిదాను ప్రతిపాదించింది. ఇప్పటివరకు రాష్ట్రంలోని వ్యక్తులు.. సంస్థల ఫోన్లను ట్యాప్ చేసే అధికారం (కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే) ఉన్న సంగతి తెలిసిందే. అందుకు భిన్నంగా రాష్ట్రం వెలుపల ఉన్న వ్యక్తుల ఫోన్లను కూడా ట్యాప్ చేసేందుకు వీలుగా రాష్ట్రాలకు కొత్త అధికారాలు దఖల పరుస్తూ కొత్త నిబంధనను ప్రతిపాదించింది.ఇందులో భాగంగా చట్టబద్ధమైన ట్యాపింగ్ నకు నిబంధనలు.. జాగ్రత్తలకు సంబంధించి టెలికమ్యూనికేషన్స్ నిబంధనలు 2024లో మార్పుల్ని పేర్కొంటూ కేంద్రంలోని కమ్యూనికేషన్ల శాఖ ముసాయిదా ప్రకటనను వెలువరించింది. ఇందులో రూల్ 2(సి) కింద ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ పరిధిలో అయితే కేంద్ర హోం శాఖ కార్యదర్శి.. రాష్ట్ర పరిధిలో అయితే రాష్ట్ర హోం శాఖ కార్యదర్శికి ఫోన్ ట్యాపింగ్నకు అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.దీనికి అదనంగా మరోరూల్ ను జోడించారు. ఇందులో ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం తన ప్రాదేశిక సరిహద్దుల బయట ఉన్న వ్యక్తుల ఫోన్లను కేంద్రం అనుమతితో ట్యాప్ చేయొచ్చు. అయితే సదరు రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి నుంచి వచ్చే వినతి ఆధారంగా కేంద్ర హోంశాఖ కార్యదర్శి అనుమతి ఇచ్చేందుకు వీలుగా అవకాశాన్ని కల్పించారు. దీనిపై ఉన్న అభ్యంతరాలు.. అభిప్రాయాలను నెల లోపు అందజేయాలని కేంద్రం కోరింది.అయితే.. ఇతర రాష్ట్రాల్లోని వ్యక్తుల ఫోన్లను ట్యాప్ చేయటానికి ఎప్పుడు అనుమతిస్తారన్న దానిపైనా కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ప్రజా భద్రత.. ప్రజా అత్యవసర పరిస్థితి.. ప్రజా ప్రయోజనాల భద్రతకు సంబంధించిన అంశాల మీద కేంద్రం నుంచి రాష్ట్రం ట్యాపింగ్ నకు అనుమతి తీసుకోవచ్చు. దేశ రక్షణ.. జాతీయ భద్రత.. విదేశాలతో స్నేహపూర్వక సంబంధాలు.. శాంతిభద్రతల ప్రయోజనాల్ని కాపాడేందుకు వీలుగా.. ఏదైనా నేరాన్ని ముందుగా ఆరికట్టటానికి వీలుగా ఫోన్లు ట్యాపింగ్ చేసే వీలుంది.ఇక.. కేంద్రం తెర మీదకు తీసుకొచ్చిన ఈ ముసాయిదాపై తమ అభిప్రాయాల్ని వెల్లడించాలన్న ఆసక్తి ఉన్న వారు.. జాయింట్ సెక్రటరీ (టెలికాం), టెలి కమ్యూనికేషన్స్ డిపార్ట్ మెంట్, కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, సంచార్ భవన్, 20 అశోకా రోడ్, న్యూఢిల్లీ 110 001. అయితే.. అభిప్రాయాల్ని నెల రోజుల్లోపు పంపించాల్సి ఉంటుంది.

# ఏకైక- హ్యాట్రిక్ ఎమ్మెల్యే.. రాజాసింగ్ దారెటు.. కాంగ్రెస్-బీఆర్ఎస్?



**హైదరాబాద్ పెన్ పవర్:** 2014లో తెలంగాణలో గెలిచిన ఐదుగురు బీజేపీ ఎమ్మెల్యేల్లో ఒకరైన రాజాసింగ్.. ఇప్పుడు ఆ పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణలో 2018లో గెలిచిన ఏకైక బీజేపీ శాసనసభ్యుడైన రాజాసింగ్ ఇప్పుడు కమలం పార్టీకి దూరమయ్యారు. మరి ఆయన దారులు ఎటు...?2023లో 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు గెలుపొందగా.. వారిలో రాజాసింగ్ ఒకరు. మిగతావారికంటే ఈయన భిన్నం.. ఎందుకంటే హ్యాట్రిక్ ఎమ్మెల్యే. బహుశా తెలుగు రాష్ట్రాల్లో హ్యాట్రిక్ కొట్టిన బీజేపీ ఎమ్మెల్యే ఈయనేనేమో...? లేదా ఆ ఒకరిద్దరిలో రాజాసింగ్ ఒకరేమో?పాతబస్తీలో గోషామహల్ నుంచి మూడోసారి గెలిచిన రాజాసింగ్ బీజేపీకి రామ్ రామ్ చెప్పారు. మజ్లిస్ పార్టీకి పట్టున్న ఈ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తూ వస్తున్న రాజాసింగ్ మరిప్పుడు ఏం చేస్తారు? స్వతంత్ర ఎమ్మెల్యేగా ఉంటారా? లేక బీఆర్ఎస్ లో చేరుతారా? అధికార కాంగ్రెస్ వైపు మొగ్గుతారా? అనేది ఆసక్తికరంగా మారింది.రెండేళ్ల కిందట జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాజాసింగ్ బీజేపీ శాసనసభా పక్ష నేత పదవిని ఆశించారు. కానీ, కొన్ని అంశాల ప్రాతిపదికన ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఇచ్చారు. బీజేపీలో కేంద్ర మంత్రి బండి సంజయ్ అండదండలు ఉన్నప్పటికీ రాజాసింగ్ కు నిరాశ తప్పలేదు. అప్పటినుంచి పార్టీతో ఆయన అంటీముట్టనట్లు ఉంటున్నారు. విమర్శలు కూడా చేస్తున్నారు. లోక్ సభ ఎన్నికల్లో ప్రచారం కూడా చేయలేదు. హైదరాబాద్ నియోజకవర్గంలో మహిళను నిలిపినా మద్దతు కూడా ప్రకటించలేదు.రాజాసింగ్ వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే ఆయన తెలంగాణలో అధికార పార్టీ కాంగ్రెస్ కు దగ్గరవుతున్నారా? అనిపిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డిని పలుసార్లు ప్రశంసించారు. మరోవైపు రాజాసింగ్ బీఆర్ఎస్ వైపు మొగ్గడానికి అవకాశం తక్కువే. ఆ పార్టీకి రాజాసింగ్ దూరం అన్నట్లుగానే ఉంటుంది వ్యవహార శైలి.

ఈ రెండూ కూడా కాకుండా రాజాసింగ్ బీజేపీలోనే కొనసాగే చాన్సులు ఎక్కువ. ఆయనపై ఇప్పటికే పలు వివాదాస్పద వ్యాఖ్యల కేసులు ఉన్నాయి. అందులోనూ పాతబస్తీలో నెగ్గాలంటే రాజాసింగ్ కు బీజేపీ వంటి పార్టీనే అవసరం. అటు బీజేపీకి కూడా రాజాసింగ్ ను వదులుకునే ఉద్దేశం ఉండదు. కాబట్టి ఆయనను బుజ్జగించి పార్టీలోనే కొనసాగించే అవకాశాలే అధికం.

## లవ్ మ్యారేజ్ చేసుకుందని మనమడ్ని దత్తత ఇచ్చేసిన తాత



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇష్టం లేని ప్రేమ పెళ్లి చేసుకుందన్న కోపంతో కూతురు బిడ్డ విషయంలో ఒక తండ్రి వ్యవహరించిన తీరు షాకింగ్ గా మారింది. విశాఖపట్నంలో చోటు చేసుకున్న ఈ ఉదంతం నగర పోలీస్ కమిషనర్ వద్దకు వెళ్లటం.. ఆ వెంటనే స్పందించిన ఆయన.. చిన్నారి ఆచూకీ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీం పుణ్యమా అని.. మూడు గంటల్లోనే దొరికేశాడు. ఇంతకూ అసలేం జరిగిందన్న విషయంలోకి వెళితే..

అరకు ప్రాంతానికి చెందిన 23 ఏళ్ల దివ్య స్వరూప తమ ప్రాంతానికే చెందిన జాన్ బాబును ప్రేమించింది. తండ్రికి ఇష్టం లేకున్నా ప్రేమ పెళ్లి చేసుకుంది. వీరి పెళ్లిని మొదట్నించి వ్యతిరేకిస్తున్న దివ్య తండ్రి. పి.శుక్ర..వారిద్దరిని విడదీయటానికి చాలానే ప్రయత్నాలు చేశారు. మొత్తానికి ఆయన పథకాలు ఫలించాయి. మనస్పర్థలతో వారిద్దరూ విడివిడిగా ఉంటున్నారు. అదే సమయానికి దివ్య స్వరూప ప్రెగ్నెంట్ అయ్యింది. డెలివరీ కోసం తండ్రి వద్దకు వచ్చింది. విశాఖలోని కేజీహెచ్ లో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే.. పుట్టిన వెంటనే పచ్చ కామెర్లు రావటంతో ఆసుపత్రిలోనే ఉంచానని.. అక్కడే వైద్యం చేయిస్తున్నట్లుగా చెప్పాడు. పలు పత్రాల మీద కుమార్తెతో సంతకాలు తీసుకున్నాడు. మరోవైపు.. పుట్టిన మగబిడ్డను తల్లికి తెలీకుండానే వేరు వారికి దత్తత పేరుతో ఇచ్చేసాడు.పిల్లాడు పుట్టి రెండు నెలలు అవుతున్నా.. ఆచూకీ లేకపోవటం.. తండ్రి ఏదో ఒక మాట చెప్పటంతో తన బిడ్డ ఆచూకీ కోసం ఆమె విశాఖలోని కంచరపాలెం పోలీసులకు.. అనంతరం నగర కమిషనర్ శంకబ్రత బాగ్చీకి కంప్లైంట్ చేశారు. పీసీ ఆదేశాలతో ఇన్ ఛార్జ్ సీఐ రవికుమార్ ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. మూడు గంటల విచారణలోనే రెండు నెలలుగా కనిపించకుండా పోయిన పసికందును పోలీసులు ట్రేస్ చేశారు.అనంతరం చిన్నారిని హోంకు తరలించి.. కేసును విచారిస్తున్నారు.

# అనంత్ అంబానీ నెల జీతం ఎంత?



**హైదరాబాద్ పెన్ పవర్:** వేలాది కోట్ల ఆస్తిపరుడికి వారి కంపెనీలో ఇచ్చే జీతం ఎంత? అందునా భారతదేశ కుబేరుడైన రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ చిన్న కొడుకు అనంత్ అంబానీకి ఇచ్చే జీతం లెక్కలు తాజాగా వెలుగు చూశాయి. దీంతో.. అతడి వార్షిక వేతనాల లెక్కల్ని తెలుసుకునేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ముకేశ్ అంబానీ చిన్న కొడుకు అనంత్ అంబానీ రిలయన్స్ ఇండస్ట్రీకి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఎన్నికైన సంగతి తెలిసిందే.తాజాగా బయటకు వచ్చిన అధికారిక పత్రాల్లోని సమాచారం ప్రకారం అనంత్ అంబానీ వార్షిక వేతనం రూ.10-20 కోట్ల మధ్యలో ఉండొచ్చని కంపెనీ వాటాదారులకు ఇచ్చిన నోటీసులో దీనికి సంబంధించిన వివరాల్ని వెల్లడించారు. అనంత్ అంబానీ ప్రస్తుతం రిలయన్స్ ఇంధన వ్యాపార బాధ్యతల్ని చూసుకుంటున్నారు.అంతేకాదు.. రిలయన్స్ గ్రూపు నిర్వహించే దాతృత్వ కార్యక్రమాలకు డైరెక్టర్ గా వ్యవహరిస్తున్నారు. రిలయన్స్ జియో ప్లాట్ ఫామ్స్.. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ బోర్డుల్లోనూ సభ్యుడిగా ఉన్న అనంత్ కు లభించే వార్షిక ఆదాయం లెక్కలు చూస్తే కనిష్ఠంగా నెలకు కోటి రూపాయిల కంటే తక్కువగా.. గరిష్ఠంగా రూ.2 కోట్ల కంటే తక్కువ ఉండటం గమనార్హం.తన వారసత్వ ప్లానింగ్ లో భాగంగా ముకేశ్ అంబానీ తన ముగ్గురు పిల్లలు ఆకాశ్.. ఈశా.. అనంత్ లను 2023లోనే ఆర్ఐఎల్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా నియమించారు. అయితే.. ఈ హోదాలో వీరికి ఎలాంటి జీతాలు ఇవ్వరు. బోర్డు సమావేశాలకు హాజరైనందుకు మాత్రం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.4 లక్షలు చొప్పున.. లాభాలపై కమిషన్ కింద ఒక్కొరికి రూ.97 లక్షలు చెల్లించారు.ఇక.. అనంత్ విషయానికి వస్తే సంస్థ ఈడీగా ఈ ఏప్రిల్ లో నియమితులయ్యారు. ఈ హోదాలో మాత్రం జీతభత్యాల్ని పొందుతారు. అంతేకాదు తన భార్యకు.. సహాయకులకు అయ్యే ప్రయాణ ఖర్చులతో పాటు.. ఆహారం.. వసతి ఖర్చుల్ని కూడా రీపే చేస్తారు. కంపెనీ వ్యాపారానికి కారు ఏర్పాట్లు.. నివాసంలోని కమ్యూనికేషన్లకు అయ్యే ఖర్చుల్ని కూడా కంపెనీ తిరిగి చెల్లిస్తుంది. భద్రతతో పాటు.. వైద్య చికిత్సలకు అవసరమయ్యే ఖర్చుల్ని కూడా కంపెనీనే భరిస్తుంది. దీంతో పాటు నికర లాభం ఆధారంగా వేతనం పొందే వెసులుబాటు ఉంది.

# కోల్ కతా గ్యాంగ్ రేలిప్.. సంచలన విషయాలు వెల్లడించిన పోలీసుల!




**హైదరాబాద్ పెన్ పవర్:** సౌత్ కోల్ కతా లా కాలేజీలో విద్యార్థిని (24) పై ఓ పూర్వ విద్యార్థి, ఇద్దరు సీనియర్ విద్యార్థులు కలిసి క్యాపస్ లోనే అత్యాచారం చేసిన ఘటన తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. అదే రాష్ట్రంలో గత ఏడాది ఆర్జీ కర్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన తర్వాత జరిగిన ఈ సంఘటన దిగ్భ్రాంతి కలిగించింది. దీనిపై పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు.అవును.. సౌత్ కోల్ కతా లా కాలేజీలో విద్యార్థినిపై జరిగిన గ్యాంగ్ రేపు తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన పోలీసులు.. ఈ కేసులో సెక్యూరిటీ గార్డు సహా నలుగురిని అదుపులోకి తీసుకున్నారు! ఈ సందర్భంగా పోలీసులు పలు కీలక విషయాలు వెల్లడించారు.ఇందులో భాగంగా... ఈ కేసులో అరెస్టైన ముగ్గురు నిందితులు పక్కా ప్లాన్ ప్రకారమే న్యాయ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. ముందు నుంచే విద్యార్థినులను వేధించిన చరిత్ర వారికి ఉందని వెల్లడించారు. పలు సందర్భాల్లో రికార్డు చేసిన దృశ్యాలతో విద్యార్థులను బ్లాక్ మెయిల్ చేసేవారని తెలిపారు.ఈ క్రమంలోనే వీరి చేతిలో అత్యాచారానికి గురైన విద్యార్థినిని కాలేజీలోకి అడుగుపెట్టిన తొలి రోజే వేధించారని.. ఆమెపై అత్యాచారానికి ముందు కూడా లైంగికంగా వేధిస్తూ రికార్డు చేసిన దృశ్యాలతో బ్లాక్ మెయిల్ చేయాలని ప్లాన్ చేశారని తెలిపారు! ఈ నేపథ్యంలో.. అత్యాచారానికి సంబంధించిన వీడియోలు ఎవరికైనా షేర్ చేశారా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

దీనికోసం.. ముగ్గురు నిందితుల ఫోన్ లను ఇప్పటికే స్వాధీనం చేసుకొన్నామని చెప్పిన పోలీసులు.. నిందితుల ఇళ్లల్లోనూ సోదాలు జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఇదే సమయంలో... స్టూడెంట్స్ యూనియన్ రూమ్, వాష్ రూమ్, గార్డ్స్ రూమ్ నుంచి ఈ ఘటనకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించినట్లు తెలిపారు.కాగా... విద్యార్థినికి ఇప్పటికే వైద్య పరీక్షలు నిర్వహించగా.. అందులో ఆమెపై గ్యాంగ్ రేలిప్ జరిగినట్లు నిర్ధారణ అయ్యిందనే సంగతి తెలిసిందే! ఈ సందర్భంగా.. బాధితురాలి వ్యక్తిగత అవయవాలను గాయపరిచారని.. మెడ చుట్టూ, ఛాతీపై పంటి గాట్లు, గోళ్లతో గీరిన గాయాలయ్యాయని చెబుతున్నారు!

మరోవైపు ఈ కేసులో ప్రధాన నిందితుడిగా చెబుతోన్న మోనోజిత్ మిశ్ర (31) అకృత్యాల గురించి పలువురు జూనియర్ విద్యార్థులు పోలీసులకు కీలక విషయాలు వెల్లడించినట్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా.. తనను పెళ్లి చేసుకుంటావా అంటూ ప్రతి అమ్మాయితో మాటలు కలిపేవాడని.. ఈ క్రమంలోనే అత్యాచారానికి గురైన యువతిని అలానే వేధించేవాడని తెలిపారు.

# సిగాచీ పరిశ్రమలో పేలుడు ఘటనలో పథ్నాలుగుకు పెరిగిన మృతుల సంఖ్య




**హైదరాబాద్ పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లా పాశమైలారం రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలిన ఘటనలో పథ్నాలుగు మంది మరణించారు. మరో 26 మందికి తీవ్రగాయాలయ్యాయి. మృతుల్లో సిగాచీ కంపెనీ మేనేజర్ కూడా ఉన్నారు. వీరిలో పన్నెండు మంది పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు. సిగాచి రసాయన పరిశ్రమలో ఇంకా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. ఇంకా కొందరు కార్మికులు భవనాల శిధిలాల కింద చిక్కుకుని ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఉదయం 9.30 గంటల ప్రాంతలో ఈ ప్రమాదం జరగ్గా వెంటనే అగ్నిమాపకసిబ్బంది తో పాటు అన్నిశాఖల అధికారులు వచ్చి సహాయక చర్యలుప్రారంభించారు. అయితే ప్రమాదం జరగడానికి గల కారణాలను కూడా పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**కుటుంబ సభ్యుల ఆందోళన...**

మరొక వైపు సిగాచి పరిశ్రమవద్ద ఉద్రిక్తత నెలకొంది. పరిశ్రమ లోపలికి వెళ్లేందుకు కార్మికుల కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. కానీ పోలీసులు ఎవరిని వెళ్లనివ్వడంలేదు. తమ వారి ఆచూకీ చెప్పాలని వారు డిమాండ్ చేస్తూ ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాయపడిన వారిని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలోమొత్తం 108మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు అక్కడ సిబ్బంది చెబుతున్నారు. ఇంకా కొందరిమంది పరిశ్రమలోపల చిక్కుకుపోయి ఉన్నారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రాయాక్టర్ ఒక్కసారిగా పేలడంతో దాదాపు ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల వరకూ పేలుడు శబ్దం వినిపించింది.

**మరో పన్నెండుమంది పరిస్థితి ఆందోళనకరం...**

పరిశ్రమలో జరిగిన పేలుడు కారణంగా అక్కడికక్కడే ఐదుగురు మరణించగా మరో తొమ్మిదిమంది గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మరణించారని అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి వంద మీటర్ల దూరంలో కార్మికులు పడిపోయారు. రియాక్టర్ ఉన్న భవనం కూడా కూలిపోవడంతో పెద్ద ప్రమాదమే సంభవించింది. మృతదేహాలన్నీకాలిపోవడంతో గుర్తించేందుకు ఫోరెన్సిక్ నిపుణులు ఆసుపత్రికి చేరుకున్నారు. మార్చురీకి చేరుకున్న ఫోరెన్సిక్ నిపుణులు మృతదేహాలను గుర్తించే పనిలో పడ్డారు. మృతులు ఎక్కువ మంది ఒడిశా,బీహార్ కు చెందిన కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. గాయపడిన వారందరికీ మెరుగైన వైద్య సౌకర్యాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. మంత్రుల బృందం కూడా ఘటన స్థలాన్నిపరిశీలించింది. ప్రభుత్వం కార్మికుల కుటుంబాలను ఆదుకుంటుందని చెప్పారు.

## ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డుపై జైస్వాల్ కన్ను..

## 97 పరుగుల దూరంలో యువ సంచలనం!

- టెస్టుల్లో అత్యంత వేగంగా 2000 పరుగుల రికార్డుకు చేరువలో జైస్వాల్
- ద్రవిడ్, సెహ్వాగ్ రికార్డును బద్దలు కొట్టేందుకు గొప్ప అవకాశం
- 40 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించిన దిగ్గజాలు
- ప్రస్తుతం 38 ఇన్నింగ్స్‌లలో 1903 పరుగులు చేసిన యశస్వి
- రికార్డు బ్రేక్ చేయాలంటే మరో 97 పరుగులు అవసరం
- ఇంగ్లాండ్‌తో రెండో టెస్టులో ఈ ఫీట్ అందుకునే ఛాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా యువ సంచలనం, ఓపెనర్ యశస్వి జైస్వాల్ టెస్టు క్రికెట్‌లో ఓ అరుదైన రికార్డుకు అత్యంత చేరువలో ఉన్నాడు. భారత క్రికెట్ దిగ్గజాలైన రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్‌ల పేరిట ఉన్న ప్రతిష్ఠాత్మక రికార్డును బద్దలు కొట్టేందుకు సిద్ధమయ్యాడు. టెస్టు ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 2వేల పరుగులు పూర్తిచేసిన భారత బ్యాటర్‌గా నిలిచే సువర్ణావకాశం అతడి ముందు నిలిచింది.ప్రస్తుతం ఈ రికార్డు ద్రవిడ్, సెహ్వాగ్‌ల పేరిట సంయుక్తంగా ఉంది. వీరిద్దరూ తమ కెరీర్‌లో 40 ఇన్నింగ్స్‌లలో 2000 పరుగుల మైలురాయిని చేరుకున్నారు. 1999లో న్యూజిలాండ్‌పై ద్రవిడ్ ఈ ఘనత సాధించగా, 2004లో ఆస్ట్రేలియాపై సెహ్వాగ్ దీనిని అందుకున్నాడు. అయితే, 2023 జులైలో వెస్టిండీస్‌పై అరంగేట్రం చేసిన యశస్వి జైస్వాల్ కేవలం 38 టెస్టు ఇన్నింగ్స్‌లలోనే 52.86 సగటుతో 1,903 పరుగులు సాధించి అద్భుత ఫామ్‌లో ఉన్నాడు.ఈ నేపథ్యంలో జులై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్ జైస్వాల్‌కు కీలకం కానుంది. ఈ మ్యాచ్‌లో అతను మరో 97 పరుగులు చేయగలిగితే, కేవలం 39 ఇన్నింగ్స్‌లలోనే 2,000 పరుగుల మార్క్‌ను అందుకుంటాడు. తద్వారా ద్రవిడ్, సెహ్వాగ్‌లను వెనక్కి నెట్టి సరికొత్త చరిత్ర సృష్టిస్తాడు.ఇటీవల

లీడ్స్‌లోని హెడింగ్లీలో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ అద్భుతంగా రాణించాడు. 159 బంతుల్లో 16 ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేసి శతకంతో కదం తొక్కాడు. అయితే, రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం కేవలం 4 పరుగులకే ఔటై నిరాశపరిచాడు. ఈ నేపథ్యంలో రెండో టెస్టులో నిలకడగా ఆడి ఈ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంటాడని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## 8 నెలలకే మార్చేశారు.. పాకిస్థాన్ టెస్ట్ జట్టుకు కొత్త కోచ్

**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులకు ఇదేం కొత్త విషయం కాకపోవచ్చు. సిరీస్ ఓడిన ప్రతిసారి పాకిస్తాన్ క్రికెట్‌లో ఇలాంటి ఘటనలు సదా మామూలే. పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఓటములకు బాధ్యులైన ఆటగాళ్లను తప్పించాల్సింది పోయి కోచ్‌లను మారుస్తూ ఉంటుంది. ఇప్పుడు మరోసారి అలాంటిదే జరిగింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ 2025-27 కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తమ టెస్ట్ జట్టుకు కొత్త కోచ్ ను నియమించింది.పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (%ూజదీ%) సోమవారం (జూన్ 30) పాక్ రెడ్-బాల్ జట్టుకు ప్రధాన కోచ్‌గా మాజీ ఆల్ రౌండర్ అజార్ మహమూద్‌ను నియమిస్తూ కీలక ప్రకటన చేసింది. ఆస్ట్రేలియా చేతిలో టీ20 సిరీస్ కోల్పోయిన గంటల వ్యవధిలోనే ఆ జట్టు ప్రధాన కోచ్ జేసన్ గిలెస్పీపై వేటు వేసింది. గిలెస్పీ స్థానంలో గత ఏడాది నవంబర్ లో ని పాక్ క్రికెట్ బోర్డు



ఆ జట్టు మాజీ బౌలర్ ఆకిబ్ జావేద్‌ను నియమించగా.. 8 నెలల తర్వాత జావేద్ స్థానంలో తాజాగా ఆల్ రౌండర్ అజార్ మహమూద్‌ను తీసుకొచ్చి ఆశ్చర్యపరించింది.2016 నుంచి 2019 మధ్య పాకిస్తాన్ బౌలింగ్ కోచ్‌గా పనిచేసిన అనుభవం మహమూద్ కు ఉంది. 2023లో న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అతను స్టాండ్-ఇన్ హెడ్ కోచ్‌గా కూడా పనిచేశాడు. పాక్ డొమెస్టిక్ క్రికెట్ లో కరాచీ కింగ్స్, ముల్తాన్ సుల్తాన్స్‌ల జట్లకు బౌలింగ్ కోచ్‌గా.. ఇస్లామాబాద్ యునైటెడ్‌కు ప్రధాన కోచ్‌గా పని చేసిన అనుభవం ఉంది. 1996 నుంచి 2007 వరకు మధ్య కాలంలో పాకిస్థాన్ జట్టు తరపున మహమూద్ ప్రాతినిధ్యం వహించాడు. పాక్ తరపున 21 టెస్టులు, 143 వన్డేలు ఆడాడు. టెస్ట్ క్రికెట్‌లో 100 కంటే ఎక్కువ వన్డే వికెట్లు తీయడంతో పాటు మూడు సెంచరీలు చేశాడు. 2025 టెస్ట్ ఛాంపియన్ షిప్ లో భాగంగా అక్టోబర్ లో పాకిస్థాన్ తమ తొలి సిరీస్ సౌతాఫ్రికాతో ఆడనుంది. మహమూద్ కోచ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జరగనున్న తోలి సిరీస్ ఇదే. పాకిస్తాన్ 2023-25 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ లో ఘోరంగా ఆడింది. పాయింట్ల పట్టికలో 9 వ స్థానంలో నిలిచింది. ఐదు విజయాలు సాధించిన పాక్.. తొమ్మిది ఓటములతో 27.98 పాయింట్ల శాతాన్ని సాధించారు. 2023-24 మధ్య వరుసగా ఆరు టెస్ట్ పరాజయాలు ఉన్నాయి.

## 'మిస్టర్ కూల్' ట్యాగ్‌పై ట్రేడ్ మార్క్ రిజిస్టర్ చేసుకున్న ధోనీ

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా మాజీ కెప్టెన్.. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ సారథి మహేంద్ర సింగ్ ధోనీ తన ఐకానిక్ ట్యాగ్ 'కెప్టెన్ కూల్' ట్రేడ్‌మార్క్‌ను రిజిస్టర్ చేసుకున్నారు. రిపోర్ట్స్ ప్రకారం ఈ టీమిండియా మాజీ నాయకుడు జూన్ 5, 2023న జార?ండ్‌లో ట్రేడ్‌మార్క్‌ను దాఖలు చేశాడు. దరఖాస్తు సమాచార చిత్రం సోషల్ మీడియాలో కనిపించడంతో వైరల్ గా మారుతుంది. వైరల్ అయిన పోస్ట్ ప్రకారం, భారత మాజీ కెప్టెన్ జూన్ 5న రితి స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా టైటిల్ కోసం ట్రేడ్‌మార్క్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు.ట్రేడ్ మార్క్స్ రిజిస్ట్రీ పోర్టల్ ప్రకారం.. ఈ ట్రేడ్‌మార్క్ జూన్ 16, 2025న అధికారిక ట్రేడ్‌మార్క్ జర్నల్‌లో ప్రచురించబడింది. "ట్రేడ్‌మార్క్ చట్ట రంగంలో ఇటీవలి పరిణామాన్ని పంచుకోవడం ఆనందంగా ఉంది. ఇది వ్యక్తిత్వ హక్కులకు సంబంధించినది". అని ధోని న్యాయవాది మాన్సి అగర్వాల్ అన్నారు. ట్రేడ్‌మార్క్ కలిగి ఉండటం వలన క్రీడాకారులు తమ పేరు, లోగో లేదా బ్రాండ్‌ను రక్షించుకోవడానికి చట్టపరమైన అధికారం కలిగి ఉంటారు. ట్రేడ్‌మార్క్‌తో అనుమతి లేకుండా మరొకరు తమ గుర్తింపును ఉపయోగించడానికి ప్రయత్నిస్తే చట్టపరమైన చర్య తీసుకోవడం సులభం అవుతుంది.ఒక ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించగానే క్రేజ్, ఫాలోయింగ్ తగ్గిపోవడం సహజం. కానీ భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ విషయంలో దీనికి భిన్నం. ఈ స్టార్ ఆటగాడికి ఆటకు గుడ్ బై చెప్పిన తర్వాత క్రేజ్ ఆకాశాన్ని దాటేసింది. ఇంత అభిమానానికి కారణం ఐపీఎల్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఐపీఎల్ లో చెన్నైకు ప్రాతినిధ్యం వహిస్తున్న ధోనీ కెప్టెన్ గా జట్టును 5 సార్లు ఛాంపియన్ గా నిలిపాడు. తన కూల్ కెప్టెన్ తో టీమిండియాకు టీ20, వన్డే వరల్డ్



కప్, ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్స్ అందించాడు. దీంతో ఫ్యాన్స్ ధోనీని ముద్దుగా కెప్టెన్ కూల్ గా పిలుచుకుంటారు. 43 ఏళ్ళ ధోనీ ప్రస్తుతం ఇటీవలే ఐపీఎల్ 2025 ముగించుకున్నాడు. చెన్నై సూపర్ కింగ్స్ తో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాడు. గత రెండు సీజన్ లో చివర్లో వచ్చి మెరుపులు మెరిపిస్తూ ఫ్యాన్స్ కు ఖుషీ చేస్తున్నాడు. 2023 ఐపీఎల్ తర్వాత చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ బాధ్యతల నుండి వైదొలిగిన ధోనీ 2025 ఐపీఎల్ లో గైక్వాడ్ గాయంతో మరోసారి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. 2026 ఐపీఎల్ సీజన్ లో ఆడతాడా లేదా అనే విషయంలో ధోనీ ఇంకా ఎలాంటి నిర్ణయం అధికారికంగా ప్రకటించలేదు.



## బీచ్ రిసార్ట్‌లో హీరోయిన్ విలాసాలు

వేడెక్కించే ఫోటోషూట్లతో నిరంతరం అందరి దృష్టి తనవైపు ఉండేలా చూసుకోవడంలో అవ్ నీత్ చాణక్యం మెచ్చదగినదే. కానీ ఈ భామ ఇటీవల హద్దు మీరుతోంది. టూమచ్ గా గ్లామర్ ని ఆరబోసేందుకు ఉత్సాహపడుతోంది. తాజాగా అవ్ నీత్ గ్లామరస్ ఫోటోషూట్ ఒకటి ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. బికినీ బీచ్ లో ఒక అందమైన రిసార్ట్ లో అవ్ నీత్ ఫుల్ గా చిల్ చేస్తోంది. ఇందులో స్విమ్మింగ్ పూల్ సహా ప్రతిదీ ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. అక్కడే జాగింగ్.. జిమ్.. స్విమ్మింగ్ సహా సకలసౌకర్యాలు అవ్ నీత్ కి అందుబాటులో ఉన్నాయని అర్థమవుతోంది. అవనీత్ కౌర్ బుల్లితెరపై కెరీర్ ప్రారంభించి, అటుపై సినీరంగంలో ప్రవేశించింది. కౌర్ మర్దానీలో మీరా పాత్రతో టికు వెడ్స్ షేరులో టికు పాత్రలతో పాపులరైంది. చంద్ర నందినిలో చారుమతి, అలాద్దీన్‌లో యాస్మిన్ - నామ్ తో సునా హెూగా చిత్రాల్లో పాత్రలతో ఆకట్టుకుంది. కౌర్ 2010లో జీటీవీ డ్యాన్స్ షో %-%డాన్స్ ఇండియా డాన్స్- లిటిల్ మాస్టర్స్%-%తో తన వృత్తిని ప్రారంభించింది. అవ్ నీత్ సెమీ-ఫైనల్‌కు ముందే ఎలిమినేట్ అయింది. ఆ తర్వాత డ్యాన్స్ కే సూపర్‌స్టార్స్‌లో పాల్గొంది. ఈ వేదికలో ఆమె %-%డ్యాన్స్ ఛాలెంజర్స్%-% బృందంలో చేరింది. కౌర్ 2012లో లైఫ్ ఓకే మేరీ మాతో తన నటనా రంగ ప్రవేశం చేసింది. ఇందులో ఆమె జిల్మిల్ పాత్రను పోషించింది. ఆ తర్వాత సాబ్ టీవీలో తేధే హై పర్ తేరే మేరే హైన్‌లో నటించింది. 2012లో, కలర్స్ టీవీ సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో ఝలక్ దిఖ్లా జాలో పాల్గొంది, అక్కడ ఆమె దర్శీల్ సఫారీతో పోటీ పడింది. ఈ షోలో కనిపించిన అతి పిన్న వయస్కురాలు అవ్ నీత్. స్వతహాగానే క్రేజీ షోలలో చూసిన ప్రజలు తనను అభిమానించడం ప్రారంభించారు. అటుపై కౌర్ లైఫ్ ఓకే లో సావిత్రి - ఏక్ ప్రేమ్ కహానీలో నటించింది. అందులో రాజకుమారి దమయంతి పాత్ర పోషించింది. ఆగస్ట్ 2013లో కౌర్ జీ టీవీ %-%ఏక్ ముత్తి ఆస్మాన్%-%లో పాఖీ పాత్ర పోషించింది. కౌర్ 2014లో ప్రదీప్ సర్కార్ %-%మర్దాని%-%తో తన సినీ జీవితాన్ని ప్రారంభించింది. అటుపై వరుస చిత్రాల్లో నటిస్తోంది. ఆమె సన్నీ సింగ్ సరసన లవ్ కి అరేంజ్డ్ మ్యారేజ్‌లో కూడా నటించింది.

**నేహా మాలిక్ కేన్స్ 2025 రెడ్ కార్పెట్ వస్త్రధారణ**





**నభా నటేష్ అందం, స్టైల్ మరియు మనోజ్ఞతను కొల్లగొట్టింది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com